

5 లో

పెన్షన్ పండుగ...
ఇంటింటికీ మంత్రి నారాయణ

RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM

**విలేకరులు కావలెను**

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0

ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :247 సంపాదకులు: కలిచేటి వెంకయ్య ఆదివారం 2 ఆగస్టు 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad




# ఉత్తరాంధ్ర... ఇకపై ఉత్తమ ఆంధ్ర

భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్రకు కొత్త దశ - ఎయిర్ పోర్టుకు నాడు కొబ్బరి కాయ కొట్టాం... నేడు గుమ్మడి కాయ కట్టాం

మోదీ నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం - ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ అభివృద్ధి చేస్తాం... 8 ప్రాధాన్యత ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

వంశధార-గోదావరి నదులను అనుసంధానిస్తాం - అభివృద్ధిని అడ్డుకున్న పార్టీ అడ్రస్ లేకుండా పోయింది

మోదీ లాంటి నాయకుడు దేశానికి లభించడం అదృష్టం - 2047 వికసిత్ భారత్ మోదీతోనే సాధ్యం

భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు - అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన ప్రధాని మోదీ

రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు రాత్రి - పగలు కష్టపడుతున్నారన్న ప్రధాని మోదీ



**భోగాపురం, సింధూరదర్శిని:** ఉత్తరాంధ్ర ఇకపై అభివృద్ధిలో ఉత్తమ ఆంధ్రగా ఉండబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు అన్నారు. భోగాపురంలో అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో ఉత్తరాంధ్ర దశ-దిశ మారబోతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు



అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారమని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన జీఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, ప్రస్తుతం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇద్దరూ మిగతా 2లో...



# మధ్యవర్తిత్వం భారత నాగరికతలోనే ఉంది

సీజేఐ సూర్యకాంత్

వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం భారత సంస్కృతిలో భాగమన్న సీజేఐ సూర్యకాంత్

జైపూర్‌లో జరిగిన కామన్వెల్త్ మధ్యవర్తిత్వ సదస్సులో కీలక ప్రసంగం

వేదాలు, రామాయణ, మహాభారతాల్లోనే మధ్యవర్తిత్వ సూత్రాలున్నాయని వెల్లడి

జైపూర్:వివాదాలను పరస్పర అంగీకారంతో, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడం భారతీయ నాగరికతలో అంతర్భాగ మని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. జైపూర్‌లో నిర్వహిస్తున్న కామన్వెల్త్ మధ్యవర్తిత్వ సదస్సు రెండో రోజైన శనివారం ఆయన ప్రసంగించారు. మిగతా 2లో...

# విజయవాడ రైల్వే ప్రాజెక్టులపై

## దక్షిణ కోస్తా రైల్వే జీఎంతో చర్చించిన కేశినేని చిన్ని

విజయవాడ రైల్వే ప్రాజెక్టులపై దక్షిణ కోస్తా రైల్వే జీఎంతో చర్చించిన కేశినేని చిన్ని

విజయవాడతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై చర్చ

కొత్త లైన్లకు సంబంధించి ప్రతిపాదనలు అందించామన్న కేశినేని చిన్ని

8 కొత్త రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని కోరామని వెల్లడి

**విజయవాడ, సింధూరదర్శిని:** విజయవాడ పార్లమెంట్ పరిధిలోని రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధి, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని అడుగులు వేస్తున్నారు. దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ మాథుర్‌ను శనివారం ప్రత్యేకంగా కలిసిన ఎంపీ. నగరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న పలు కీలక రైల్వే ప్రాజెక్టులపై విస్తృతంగా చర్చించారు. భేటీ అనంతరం కేశినేని చిన్ని మీడియాతో మాట్లాడుతూ... విజయవాడలో నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను



తొలగించేందుకు, కొత్త రైల్వేలైన్లు అందుబాటులోకి తెచ్చేందుకు పలు ప్రతిపాదనలు అందజేసినట్లు వెల్లడించారు. చారిత్రక, పారిశ్రామిక ప్రాధాన్యత కలిగిన కొండపల్లి రైల్వే స్టేషన్‌ను 'అమృత్ భారత్' పథకం కింద ఎంపిక చేసి ఆధునీకీకరించాలని జీఎంను కోరినట్లు తెలిపారు. విజయవాడ నగరంలో తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా వేర్వేరు ప్రాంతాల్లో 8 కొత్త రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని కోరినట్టు వెల్లడించారు. విజయవాడ వెస్ట్, సెంట్రల్ నియోజక వర్గాల ప్రజలకు అత్యంత కీలకమైన మిగతా 2లో...



# ఎర్రబస్సు కూడా రాని భోగాపురానికి ఎయిర్‌బస్సు ఎందుకు?

## అని జగన్ ఎక్కడా అనలేదు: సజ్జల

టీడీపీ నేతలు కావాలనే విషప్రచారం చేస్తున్నారన్న సజ్జల

చిన్నారి అడిగిన మాటలనే జగన్ ప్రస్తావించారని వెల్లడి

విమానాశ్రయం పనులు 80 శాతం వైసీపీ పాలనలోనే పూర్తయ్యాయన్న సజ్జల

**అమరావతి, సింధూరదర్శిని:**భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం విషయంలో అధికార తెలుగుదేశం పార్టీ నేతలు కావాలనే విషప్రచారం చేస్తున్నారని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. భోగాపురం విమానాశ్రయం అంశంపై వైసీపీని లక్ష్యంగా మిగతా 2లో...

# నీట్ యూజీ 2026: ఆగస్టు 4 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం

నీట్ యూజీ 2026 కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ప్రకటించిన ఎన్టీఏ

ఆగస్టు 4 నుంచి ఆల్ ఇండియా కోటా కౌన్సెలింగ్ ప్రారంభం

సెప్టెంబర్ 8 నుంచి అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల తరగతులు

సెలవుల్లోనూ పనిచేయాలని మెడికల్ కాలేజీలకు ఆదేశాలు



**సింధూరదర్శిని:**నీట్ యూజీ-2026 కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) శనివారం ప్రకటించింది. దీని ప్రకారం, ఆల్ ఇండియా కోటా సీట్ల భర్తీకి ఆగస్టు 4 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల మిగతా 2లో...

# వాట్సాప్ అంకుల్స్‌పై ఇన్‌స్టా పిల్లలు గెలిచారు: కేటీఆర్

వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్ జీ ఓటర్లు

సోషల్ మీడియా వల్లే జవాబుదారీతనం పెరిగిందన్న కేటీఆర్

నేటి యువతరం రీల్స్ రూపంలో వార్తలు చూస్తోందని వ్యాఖ్య



**హైదరాబాద్, సింధూరదర్శిని:** వచ్చే ఎన్నికల్లో 50 శాతానికి పైగా జెన్-జీ తరం ఓటర్లే కీలక పాత్ర పోషించబోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇటీవల నీట్ పరీక్ష వైఫల్యంపై జరిగిన పోరులో 'ఇన్‌స్టా పిల్లలు' విజయం సాధించారని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం మిగతా 2లో...

# మధ్యవర్తిత్వం భారత నాగరికతలోనే ఉంది

**(మొదటిపేజీ తరువాయి)**

2023లో మధ్యవర్తిత్వ చట్టం అమల్లోకి రాకముందు నుంచే మన సంస్కృతిలో ఈ విధానం ప్రాచుర్యంలో ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో శాసన, న్యాయవ్యవస్థలు ఈ పద్ధతిని మరింత బలోపేతం చేశాయని తెలిపారు. ఈ సందర్భంగా ఒక నారింజ పండు కోసం వివాదానికి దిగిన ఇద్దరు సోదరీమణుల కథను ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. ఒకరికి పండు గుజ్జు, మరొకరికి తొక్క అవసరమైనప్పటికీ, ఆ విషయం స్పష్టంగా మాట్లాడుకోకపోవడంతో వారు పండును చెరిసగం పంచుకున్నారని, ముందే తమ అవసరాల గురించి చర్చించుకుని ఉంటే ఇద్దరికీ పూర్తిస్థాయిలో ప్రయోజనం చేకూరేదని వివరించారు. మన ప్రాచీన గ్రంథాలైన వేదాలు, రామాయణం, మహాభారతాల్లోనూ మధ్యవర్తిత్వానికి సంబంధించిన అనేక అంశాలు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. కౌటిల్యుడి అర్థశాస్త్రంలో పేర్కొన్న సామ, దాన, భేద, దండోపాయం అనే నాలుగు పాలనా పద్ధతుల్లో మొదటిదైన 'సామ' నుంచే ఆధునికమధ్యవర్తిత్వం ఉద్భవించిందని విశ్లేషించారు. భారతీయ సంప్రదాయంలో వివాద పరిష్కారానికి తొలుత కుటుంబం (కుల), తర్వాతవర్గం (శ్రేణి),ఆపై సభ (పుగ) వద్దకు వెళ్లేవారని, ఇవన్నీ విఫలమైనప్పుడే రాజును ఆశ్రయించేవారని తెలిపారు. అంటే ఏ సమస్యకైనా మొదటి అడుగు ఎప్పుడూ సంప్రదింపులేనని ఆయన వివరించారు. ఇరుపక్షాల మధ్య స్నేహపూర్వక పరిష్కారం కుదర్చడమే తన న్యాయవాద వృత్తిలో అత్యంత సంతృప్తినిచ్చిన అనుభవమని మహాత్మా గాంధీ చెప్పిన మాటలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. మధ్యవర్తిత్వం అనేది చట్టబద్ధం కావడానికి ముందే భారతీయుల రక్తంలో ప్రవహిస్తోందని, అది మన సంస్కృతిలో విడదీయరాని భాగమని జస్టిస్ సూర్యకాంత్ తన ప్రసంగంలో వివరించారు.

## విజయవాడ రైల్వే ప్రాజెక్టులపై దక్షిణ కోస్తా రైల్వే జీఎంతో చర్చించిన కేశినేని చిన్ని

**(మొదటిపేజీ తరువాయి)**

ఎర్రకట్ట వంతెన నిర్మాణంతో పాటు, గుణదల వద్ద ఉన్న రాజ-8 లెవల్ క్రాసింగ్ సమస్యను త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరాన్ని వివరించినట్టు తెలిపారు. విజయవాడ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనుల కోసం గతంలో టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాలేదని పేర్కొన్న ఎంపీ... త్వరలోనే ఏపీ ఎంపీలందరం కలిసి కేంద్ర రైల్వేమంత్రిని కలిసిఅమృత్ భారత్ కింద నిధులు వేగంగా మంజూరయ్యేలా కోరుతామని చెప్పారు. విజయవాడ నుంచి గుత్తి మీదుగా బెంగళూరుకు నేరుగా కొత్త రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖను కోరనున్నట్లు కేశినేని చిన్ని స్పష్టం చేశారు.

## ఎర్రబస్సు కూడా రాని భోగాపురానికి ఎయిర్‌బస్సు ఎందుకు? అని జగన్ ఎక్కడా అనలేదు: సజ్జల

**(మొదటిపేజీ తరువాయి)**

చేసుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు. వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యలను టీడీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా వక్రీకరిస్తున్నారని సజ్జల ధ్వజమెత్తారు. ఎర్రబస్సు కూడా రాని భోగాపురానికి ఎయిర్‌బస్సు ఎందుకు? అని జగన్ ఎక్కడా అనలేదని... ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించే సమయంలో ఓ చిన్నారి అడిగిన మాటలను మాత్రమే జగన్ ప్రస్తావించారని.. దాన్ని అధికార పార్టీ నేతలు తప్పుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలో చంద్రబాబు కేవలం ఒక నల్లరాయిని తెచ్చి హడావుడిగా శంకుస్థాపన చేసి సరిపెట్టారని సజ్జల విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే భూసేకరణ, పరిహారం చెల్లింపులు, కీలక అనుమతులన్నింటినీ క్లియర్ చేసి శరవేగంగా పనులు జరిపించామని గుర్తు చేశారు. ఎయిర్‌పోర్టుకు సంబంధించిన 80శాతం పనులు వైసీపీ పాలనలోనే పూర్తయ్యాయని, మిగిలిన కొద్దిపాటి పనులను మాత్రమే ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. కష్టమంతా ఒకరు చేస్తే ఆ క్రెడిట్ మొత్తాన్ని చంద్రబాబు చోరీ చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మిగిలిన పనులను పూర్తి చేయాల్సిందే కదాఅని అన్నారు.భోగాపురం విమానాశ్రయం సాకారమవ్వడంలో నాటి జగన్ ప్రభుత్వ కృషి అత్యంత కీలకమైనదని సజ్జల స్పష్టం చేశారు.

## వాట్సాప్ అంకుల్స్‌పై ఇన్‌స్టా పిల్లలు గెలిచారు: కేటీఆర్

**(మొదటిపేజీ తరువాయి)**

హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మారుతున్న రాజకీయ సమీకరణాలు, యువతరం ప్రాధాన్యతపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "యువతరం సరికొత్త రీతిలో ఢిల్లీలో కదం తొక్కింది. ఎవరితోనైతే ఘర్షణకు వెళ్లకూడదో, ప్రధాని మోదీ సరిగ్గా వారితోనే తలపడ్డారు. ఇటీవల జరిగిన పరిణామాల్లో 'వాట్సాప్ అంకుల్స్'తో సాగిన పోరులో 'ఇన్‌స్టా పిల్లలు' ఎలా పైచేయి సాధించారో దేశం మొత్తం చూసింది" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ సైతం అర్ధరాత్రి సమయంలో ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్ట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా లేకపోతే పాలకుల్లో జవాబుదారీతనం ఉండేది కాదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. నేటి యువత వార్తాపత్రికలు చదవడం గానీ, టీవీ ఛానెళు చూడటం గానీ తగ్గించారని, 18 నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్న వారు వార్తలను సైతం రీల్స్ రూపంలోనే వీక్షిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## సూదివారిపాలెంలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ

ఇంకొల్లు సింధూరదర్శిని: రెండు సంవత్సరాల పరిపాలనలో అభివృద్ధిపై సాధించినటువంటి విజయాలను ప్రజలకు తెలియజేస్తూ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు కరపత్రాల పంపిణీ అభివృద్ధిపై చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రచారం నిర్వహిస్తున్నట్లు గ్రామ తెలుగుదేశం నాయకులు కోట వెంకటకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.







# ఉత్తరాంధ్ర... ఇకపై ఉత్తమ ఆంధ్ర

**(మొదటిపేజీ తరువాయి)**

ఉత్తరాంధ్ర వారేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని ముఖ్యమంత్రి అన్నారు.

**ఉత్తరాంధ్రకే వలస వచ్చే రోజులొచ్చాయి**

ప్రధాని మోదీ సహకారంతో... కేంద్రం అందిస్తున్న తోడ్పాటుతో గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించామని, వాటి ద్వారా 5.57 లక్షల ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సెంటిమెంట్ నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోదీనేనని చెప్పారు. అలాగే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కలిగించి...స్టీల్ ప్లాంట్ పునర్ వైభవం సాధించేలా ప్రధాని సహకరిస్తున్నారని సీఎం తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని సహకరించారన్నారు. మూడేళ్లల్లో రూ.2,784 కోట్లతో 8సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి అనుమతులు వచ్చాయని దానికి నిధులు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నెల 14న గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని, వంశధార-గోదావరి అనుసంధానం కూడా చేపడతామని వెల్లడించారు. పర్యాటకం, ఫార్మా, రేర్ ఎర్త్ ఖనిజాలు, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఉత్తరాంధ్ర కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి మారి, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రధాని చేతుల మీదుగానే పోలవరం... అమరావతి**

విశాఖ ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వే జోన్, పోలవరం, అమరావతికి కేంద్ర సహకారం అందించిన ప్రధాని మోదీకి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, అలాగే 2028 నాటికి అమరావతి తొలి దశను పూర్తి చేసి ప్రధానితో ప్రారంభింప చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు. ఒకప్పుడు "ఎర్రబస్సే రాదు" అని వెక్కిరించిన చోట నేడు ప్రపంచస్థాయి ఎయిర్‌బస్ దిగుతోందని, అభివృద్ధిని అడ్డుకున్న వారు అడ్రస్ లేకుండా పోయారని వ్యాఖ్యానించారు.

**మోదీ విధానం 'నేషన్ ఫస్ట్'**

ప్రపంచం ఐటీ నుంచి ఏఐ వైపు అడుగులు వేస్తున్న సమయంలో దేశానికి ప్రధాని మోదీ లాంటి సమర్థ నాయకుడు అవసరం ఉందని సీఎం అన్నారు. డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌ను నాలుగో స్థానానికి తీసుకొచ్చారని కొనియాడారు. ప్రపంచ దేశాల ముందు భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన నాయకుడు మోదీనేనని అన్నారు. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతన్న యుద్ధాల వల్ల భారత దేశంపై ఆ ప్రభావం పడకుండా చూడడంలో ప్రధాని మోదీ సక్సెస్ అయ్యారని గుర్తు చేశారు. వివిధ దేశాల ప్రజలు సరైన నాయకత్వం కోసం.. సరైన నాయకుడు కోసం ఎదురు చూస్తున్న తరుణంలో... భారత దేశానికి మోదీ రూపంలో అద్భుతమైన నాయకత్వం లభించిందని... ఇది దేశ ప్రజల అదృష్టమన్నారు. క్లిష్ట కాలంలో కూడా 144 కోట్ల భారత ప్రజల ఆశలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాని మోదీ ఒక్కరి వల్లే సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. మోదీని విమర్శించే వారికి కూడా ఆయన చేసిన మంచి... దేశానికి చేసిన సేవలు తెలుసని చెప్పారు. ప్రధాని మోదీకి దేశ ప్రజలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. తన ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో నరేంద్ర మోదీ వంటి నాయకుణ్ని చూడలేదని, "రైట్ టైమ్.. రైట్‌ప్లేస్.. రైట్‌మ్యాన్" మోదీయేనని వ్యాఖ్యానించారు.

**ఎయిర్ పోర్ట్ టెర్మినల్లో కళాకృతులను ఆసక్తిగా తిలకించిన ప్రధాని**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్‌ను ప్రారంభించిన అనంతరం చెక్-ఇన్ హాల్, ఆధునిక ప్రయాణికుల సదుపాయాలు, సాంకేతిక వ్యవస్థలను పరిశీలించారు. విమానాశ్రయ మాస్టర్ ప్లాన్, ఏవియేషన్ హబ్, ఏవియేషన్ ఎడ్యుసిటీ నమూనాలను జీఎంఆర్ ప్రతినిధులు వివరించారు. టెర్మినల్‌లో ఏర్పాటు చేసిన భారీ వీడియో వాల్‌లో ప్రదర్శించిన ఉత్తరాంధ్ర చరిత్ర, ప్రముఖ పుణ్యక్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రికి వివరించారు. విమానాశ్రయ ప్రాంగణంలోని తెలుగు కళా సంపదను ప్రతిబింబించే కళాఖండాలను ప్రధాని ఆసక్తిగా తిలకించారు. టెర్మినల్ నుంచి ఓపెన్‌టాప్ జీపులో సభా వేదికకు చేరుకునే మార్గం మధ్యలో గిరిజన మహిళలు.. విద్యార్థినులు చేసిన థింసా నృత్యంతో ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగత పలికారు. సభా ప్రాంగణానికి చేరుకున్న ప్రధానమంత్రికి ప్రజలు జాతీయ జెండాలు ఊపుతూ కరతాళధ్వనులతో స్వాగతం పలికారు.

సభా వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొందూరు ఖాదీ శాలువాతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కలిసి ఉత్తరాంధ్ర కళా వైభవానికి ప్రతీక అయిన బొబ్బిలి వీణను ప్రధానమంత్రికి జ్ఞాపికగా అందజేశారు. ఓపెన్ టాప్ జీపులో ప్రధాని మోదీ వెంట ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఉన్నారు. వేదికపై గవర్నర్ అబ్దుల్ నజీర్, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**చంద్రబాబు కృషితోనే ఏపీకి పెట్టుబడుల వెల్లువ: ప్రధాని ప్రశంసలు**

రాత్రింబవళ్లు కష్టపడి పరిశ్రమలను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితంగానే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని ప్రధాని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ సర్కార్‌లో కీలక భాగస్వాములుగా ఉన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పెట్టుబడులు-ఉపాధి-అభివృద్ధి అనే లక్ష్యంతోనే ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రధాని అన్నారు. పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి పెరుగుతుందని, ఉత్పత్తి పెరిగితే ఎగుమతులు పెరుగుతాయని, ఎగుమతులు పెరిగితే ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని, చివరికి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదే అభివృద్ధి నమూనాను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని ప్రధాని మోదీ ప్రశంసించారు.

# నీట్ యూజీ 2026 ఆగస్టు 4 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం

**(మొదటిపేజీ తరువాయి)**

విద్యా సంవత్సరం (అకడమిక్ సెషన్) సెప్టెంబర్ 8 నుంచి మొదలవుతుందని స్పష్టం చేసింది.

తొలి రౌండ్‌లో ఆల్ ఇండియా కోటా, డీమ్డ్, సెంట్రల్ యూనివర్సిటీల కౌన్సెలింగ్ ఆగస్టు 4 నుంచి 17 వరకు జరుగుతుంది. ఈ రౌండ్‌లో సీట్లు పొందిన అభ్యర్థులు ఆగస్టు 22వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది. ఆగస్టు 23న వెరిఫికేషన్ ప్రక్రియ ఉంటుంది. ఇక రాష్ట్రాల కోటా మొదటి రౌండ్ కౌన్సెలింగ్ ఆగస్టు 13 నుంచి 22 వరకు నిర్వహిస్తారు. రెండో రౌండ్ కౌన్సిలింగ్ విషయానికి వస్తే, ఆల్ ఇండియా కోటా ప్రక్రియ ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 2 వరకు, రాష్ట్రాల కోటా కౌన్సెలింగ్ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 8 వరకు కొనసాగుతుంది.నిర్దేశిత షెడ్యూల్‌ను సకాలంలో పూర్తి చేసేలా శని, ఆదివారాలు మరియు ఇతర సెలవు దినాల్లోనూ పనిచేయాలని అన్ని మెడికల్ కాలేజీలను ఎన్‌టీఏ ఆదేశించింది. తదుపరి రౌండ్లు, స్టేట్ వేకెన్సీలతో కలిపి అక్టోబర్ 10 నాటికి ప్రవేశాల ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో మే 3న జరిగిన పరీక్షను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత ప్రభుత్వం 47 మంది ఎన్‌టీఏ అధికారులను విధుల నుంచి తొలగించి, చట్టపరమైన చర్యలు చేపట్టింది. అనంతరం నిర్వహించిన రీ-టెస్ట్ ఫలితాలను జులై 16న ప్రకటించారు. ఈ క్రమంలోనే తాజాగా కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది.



## ఉరకలెత్తుతున్న గోదావరి... ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

### గోదావరి నదికి పెరుగుతున్న వరద ఉధృతి

హైదరాబాద్, సింధూరదర్శిని:గోదావరి నదికి వరద ఉధృతి అంతకంతకూ పెరుగుతోంది. ఎగువ రాష్ట్రాలు, పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నది మహోగ్ర రూపాన్ని దాల్చుతోంది. భద్రాచలం వద్ద నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరడంతో, దాని ప్రభావం ఆంధ్రప్రదేశ్‌లోని ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీపై స్పష్టంగా కనిపిస్తోంది. బ్యారేజీ వద్ద వరద ప్రవాహం 10 లక్షల క్యూసెక్కులు దాటడంతో, జలవనరుల శాఖ అధికారులు శనివారం ఉదయం మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు.జలవనరుల శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం, శనివారం ఉదయం 10 గంటల సమయానికి ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటిమట్టం 11.75 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం బ్యారేజీలోకి 10.01 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, అంతే మొత్తంలో నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో గోదావరి హెడ్ వర్క్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారికంగా మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసి, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశారు.

మరోవైపు, తెలంగాణలోని భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపంతో ప్రవహిస్తోంది. అక్కడ నీటిమట్టం ఇప్పటికే 56 అడుగులకు చేరుకోవడంతో మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. భద్రాచలం నుంచి భారీగా నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో, ధవళేశ్వరం వద్ద ప్రవాహం మరింత పెరగనుంది. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసింది.



## మౌలిక వసతులపై జిల్లా జడ్జ్ సమావేశం

గూడూరు( సింధూర దర్శిని) 1 ఆగస్టు నెల్లూరు జిల్లా; జిల్లాలోని కోర్టులో సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని త్వరలోనే వాటిని భర్తీ చేయడం జరుగుతుందని అలాగే అన్ని కోర్టులకు జనరేటర్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని జిల్లా జడ్జ్ శ్రీనివాస్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని కోర్టు హాల్ కి జిల్లా జడ్జ్ శ్రీనివాస్ విచ్చేశారు. సబ్ జడ్జిలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కోర్టు ఆవరణలో ఉన్న నాగేంద్ర పుట్ట వద్ద జడ్జిలు పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కలను నాటారు. అనంతరం కోర్టు హాళ్లను రికార్డు గదులను పరిశీలించారు. జిల్లా జడ్జి పలు సూచనలు తెలియజేశారు. అనంతరం బార్ అసోసియేషన్ కార్యాలయంలో లాయర్లతో సమావేశం నిర్వహించారు. మౌలిక వసతుల గురించి లాయర్లు జడ్జికి తెలియజేశారు. జడ్జ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కోర్టులకు హై కెపాసిటీ జనరేటర్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని త్వరలోనే వాటిని భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏడవ అదనపు జిల్లా జడ్జ్ వెంకట నాగ పవన్ ,సబ్ జడ్జిలు లాయర్లు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**డిఆర్ఓ విజయ్ కుమార్**




నెల్లూరు (సింధూర దర్శిని) 1 ఆగస్టు నెల్లూరు జిల్లా ; జిల్లాలో ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీ టెట్)–2026 పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్ఓ విజయ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావుతో కలిసి ఏపీ టెట్ పరీక్షల నిర్వహణపై నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, జిల్లాలో ఆగస్టు 5 నుంచి 16వ తేదీ వరకు మొత్తం ఆరు పరీక్షా కేంద్రాల్లో ఏపీ టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జిల్లావ్యాప్తంగా 12,236 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రవాణా, వైద్య సదుపాయాలు, భద్రత తదితర అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. పరీక్షల నిర్వహణలో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావుతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నారా గుడ్డ సంచుల వినియోగం పై అవగాహన

**కమిషనర్ వై ఓ.నందన్**



నెల్లూరు (సింధూర దర్శిని) 1 ఆగస్టు నెల్లూరు జిల్లా; నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ స్థానిక మద్రాస్ బస్టాండ్ ఎసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో వినియోగదారులకు జౌళి సంచుల ఉత్పత్తుల వాడకం పై అవగాహన కల్పించేందుకు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంచుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలంతా కూరగాయలు, నిత్యవసర వస్తువులు, ఇతర సరుకులను కొనుగోలు చేసేందుకు ప్లాస్టిక్ కవర్ల విని యోగాన్ని పూర్తిగా తగ్గించి, జౌళి, నార, గుడ్డ సంచులను వినియోగించాలని సూచించారు.పర్యావరణహితం కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఆదర్శనీయమని కమిషనర్ నిర్వాహకులను ప్రశంసించారు.

# కోవూరులో రూ.10.24 కోట్లతో ఆరు ప్రధాన రోడ్లకు ఆమోదం

**చెల్లాయపాళెం బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శంకుస్థాపన**

**రూ.1.42 కోట్లతో 2.33 కి.మీ. బీటీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం**

**రెండేళ్లలో కోవూరు నియోజకవర్గంలో రూ.770 కోట్ల విలువైన అభివృద్ధి పనులు**

కోవూరు( సింధూర దర్శిని) 1 ఆగస్టు నెల్లూరు జిల్లా ; ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారుల మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్తున్నామని తెలిపారు. శనివారం ఉదయం చెల్లాయపాళెంలో ఎన్‌హెచ్–67నుంచి చెల్లాయపాళెం–పల్లిపాళెం వయా హరిజనవాడ, చింతోపు వరకు 2.33 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.1.42కోట్ల అంచనా వ్యయంతో ఈ రహదారిని నిర్మించనున్నారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల వద్దకే వెళ్లి అభివృద్ధిని వివరిస్తున్నాం.రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న 'రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూనే, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొంది స్తున్నామని చెప్పారు. 'ఇప్పటి వరకు కోవూరు నియోజకవర్గంలో సుమారు రూ.770కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టాం. ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మాలక్ష్యం'అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



**రూ.10.24 కోట్లతో ఆరు ప్రధాన రహదారులకు ఆమోదం**

కోవూరు నియోజకవర్గంలో ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు రూ.10 కోట్ల 24 లక్షల వ్యయంతో ఆరు ప్రధాన పంచాయతీరాజ్ రోడ్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఎమ్మెల్యే వెల్లడించారు. కోవూరు మండలంలో ముదివర్తి ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి జమ్మిపాళెం వరకు 3.48 కి.మీ. రహదారి రూ.1.91 కోట్లతో మంజూరైందని తెలిపారు. అలానే ఓల్డ్ ఎంసీ రోడ్డు నుంచి ఇనమడుగు రోడ్డు వయా ఎన్టీఆర్ నగర్, పడుగుపాడు వరకు 2.62 కి.మీ. మేర రూ.1.44 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కొడవలూరు మండలంలో గండవరం నుంచి పెయ్యలపాళెం వరకు 4.74 కి.మీ. రోడ్డును రూ.2.36 కోట్లతో మంజూరైందని, బుచ్చిరెడ్డిపాళెం మండలంలో సున్నపుబట్టి ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి వవ్వేరు వరకు 2.64 కి.మీ. రోడ్డును రూ.1.78 కోట్లతో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఎన్‌హెచ్–67 నుంచి వవ్వేరు వయా ఎస్టీ కాలనీ వరకు రూ.1.33కోట్లతో, ఎన్‌హెచ్–67 నుంచి చెల్లాయపాళెం–పల్లిపాళెం వయా హరిజనవాడ, చింతోపు వరకు రూ.1.42కోట్లతో పనులు చేపట్టనున్నట్లు వివరించారు. ఈ రహదారు లన్నింటి నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించి, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.కోవూరు నియోజకవర్గంలో ఈ స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కి కోవూరు ప్రజల తరఫున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గవ్యాప్తంగా కొనసాగుతున్న 'రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు

**గూడూరు చెరువు పునరుద్ధరణకు కోటి 40లక్షలు నిధులు: ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**

గూడూరు(సింధూర దర్శిని) 1ఆగస్టు నెల్లూరు జిల్లా ; గూడూరు నియోజకవర్గంలో పలు చెరువుల అభివృద్ధికి అమృత్ 2.0 ఓ కింద, 4కోట్ల 50లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలియజేశారు. గూడూరు చెరువు పునరుద్ధరణ కార్యక్రమానికి ఆయన విచ్చేసి శంకుస్థాపన చేశారు.గూడూరు పట్టణంలోని చెరువు పునరుద్ధరణకు కోటి 40 లక్షల రూపాయలతో ప్రజా ఆరోగ్యం మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న గూడూరు చెరువు పునర్ధరణ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొని శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, అధికారులతో కలిసి చెరువు కట్టను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...గూడూరు నియోజకవర్గంలో పలు చెరువుల అభివృద్ధికి అమృత్ 2.0ఓ కింద నాలుగు కోట్ల 50లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు.మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు 13 కోట్ల రూపాయలు మంజూరైనట్లు వెల్లడించారు. గూడూరు మున్సిపాలిటీకి ఎన్నికలు జరగకుండా ఉండడానికి కారణం వైసీపీ చేసిన తప్పిదమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ పరిశీలకురాలు లక్ష్మీప్రసన్న, టిడిపి నాయకులు సీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీం, పట్టణ మరియు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రాజు, గుండాల లీలావతి, రావూరు సురేంద్ర, పప్పు, మున్సిపల్ కమిషనర్, మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# చంద్రబాబుతోనే అభివృద్ధి సంక్షేమం: ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్





గూడూరు( సింధూర దర్శిని) 1 ఆగస్టు నెల్లూరు జిల్లా; గత వైసీపీ ప్రభుత్వంలో పేద ప్రజలు అభివృద్ధి లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు.పోటుపాలెం లో జరిగిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని అర్హులైన వారికి పెన్షన్లు ఇళ్ల పట్టాలను అందజేశారు.

గూడూరు రూరల్ మండలంలోని పోటుపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికి తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొని, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకా లను గ్రామ ప్రజలకు వివరించారు. అర్హులైన వారికి పెన్షన్లు, ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో పేద ప్రజలు అభివృద్ధి లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ పరిశీలకురాలు లక్ష్మి ప్రసన్న, తాసిల్దార్ ప్రసాద్, టిడిపి నాయకులు శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, రహీం, వాటం భేటీ హరికుమార్, పట్టాభిరామిరెడ్డి పాల్గొన్నారు.


# అక్రమాలకు పాల్పడితే తగిన శిక్ష తప్పదు

**ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ - కుంబాభిషేకం ఆహ్వాన పత్రిక విడుదల చేసిన ఎమ్మెల్యే పాశం**



గూడూరు (సింధూర దర్శిని) 1 ఆగస్టు నెల్లూరు జిల్లా; శ్రీకృష్ణ ధర్మరాజు స్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలు వ్యాపారస్తులు వేరేవారికి అమ్ముకుంటున్నారని లక్షలాది రూపాయల అవినీతి జరిగిందని ఫిర్యాదులు వచ్చాయని దీనిపై విచారణ చేయించవలసిందిగా దేవాదాయ శాఖ మంత్రి కి లెటర్ పంపిస్తున్నామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న శ్రీకృష్ణ ధర్మరాజుల స్వామి దేవస్థానంలో ఈ నెలలో జరగనున్న కుంభాభిషేక పూజా కార్యక్రమాల ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఈవో రవికృష్ణ ఆలయ కమిటీ చైర్మన్ శివకుమార్ విడుదల చేశారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ శ్రీకృష్ణ ధర్మరాజు స్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ పై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నాయని లక్షలాది రూపాయలు అవినీతి జరిగిందని ఫిర్యాదు చేశారని దీనిపై దేవాదాయ శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తున్నామని దేవుని పేరుతో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారికి తగిన శిక్ష తప్పదని అన్నారు. అలాగే పలు దేవాలయాల లెక్కలు కూడా సక్రమంగా లేవని వీటిపై కూడా అవసరమైతే విజిలెన్స్ విచారణకు వెళ్తామని పేర్కొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ప్రమాణాలను మెరుగు పరచండి: కమిషనర్



నెల్లూరు (సింధూర దర్శిని) 1 ఆగస్టు నెల్లూరు జిల్లా; నెల్లూరు నగరంలోని ఆరు ప్రధానకూడళ్లలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ వద్ద మెరుగైన ప్రమాణాలను తీర్చిదిద్ది, వాహన చోదకులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ అధికారులకు సూచించారు. కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, నార్త్ సౌత్ ట్రాఫిక్ సి.ఐలతో ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థపై సమీక్షను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కె.వి.ఆర్ పెట్రోల్ స్టేషన్, ఏ.సి కూరగాయల మార్కెట్, ఎస్.పి కార్యాలయం, వి.ఆర్.సి, కనక మహల్, హరనాథపురం కూడళ్లలో ఏర్పాటుచేసిన సిగ్నలింగ్ వ్యవస్థ నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలను వేగవంతంగా తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రోడ్డు ఆక్రమణలను తొలగించి మార్గం విశాలంగా ఉండేలా, వాహనాలు సాఫీగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై ఉన్న చిన్నపాటి గుంతలు, ఇతర ప్యాచ్ వర్క్ లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, వాహనాలలో ప్రయాణించే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ ఎక్కడా స్తంభించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ట్రాఫిక్ సిఐలతో కలిసి క్షేత్రస్థాయిలో సిగ్నలింగ్ వ్యవస్థ నిర్వహణ తీరును పరిశీలించేందుకు కమిషనర్ హరినాథపురం వివిధ ప్రాంతాలలో పర్యటించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ సిఐలు కృష్ణారెడ్డి, జగన్మోహన్, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రహంతు జానీ, సిటీ ప్లానర్ రఘునాథరావు, ఈ.ఈలు శేషగిరిరావు, అనిల్‌కుమార్, డి.ఈ ముజాహిదీన్, ఏ.ఈ లు పాల్గొన్నారు.

# పుట్టినరోజును పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు

**దాత : శ్యామ్ యాదవ్**



గూడూరు (సింధూర దర్శిని) 1 ఆగస్టు నెల్లూరు జిల్లా ; ఆడంబరాలకు దూరంగా... పేదల సేవలో తరిస్తూ గూడూరులో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ సేవా సంస్థ అధ్యక్షులు, ప్రముఖ దాత మయూరి శ్యామ్ యాదవ్ తన కుటుంబ సభ్యుల పుట్టినరోజును పురస్కరించుకుని పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మయూరి శ్యామ్ యాదవ్ మనవడు కాకు తనయ్ యాదవ్, కోడలు కళ్యాణిల జన్మదినం సందర్భంగా శనివారం ఉదయం గూడూరు ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులు, సందర్శకుల సౌకర్యార్థం 5 కుర్చీలను ఉచితంగా అందజేశారు. అనంతరం మధ్యాహ్నం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, నిరుపేదలకు ఉచిత భోజన పంపిణీ (అన్నదానం) చేపట్టారు. ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ"నేటి కాలంలో పుట్టినరోజుల వంటి ప్రత్యేక సందర్భాలలో ఆడంబరాలకు పోకుండా, సమాజంలోని ఆపన్నులకు సాయం చేయడమే అత్యంత అభినందనీయం. 'సేవే నిజమైన దైవత్వం' అని నమ్మి మయూరి శ్యామ్ యాదవ్ గారి కుటుంబం సమాజ శ్రేయస్సు కోసం ముందుకు రావడం ప్రశంసనీయం. వారి సేవా నిరతి సమాజంలో మరికొందరికి ప్రేరణగా నిలుస్తుంది.

ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ కుటుంబ సభ్యులు కాటూరి శ్రీనివాసులు కుమార్ నాయుడు వివంసి మెంబర్ వెంకటేశ్వరరావు రాజశేఖర్ రెడ్డి పోతిరెడ్డి పెంచలయ్య విజయ్ సంచి మును ప్రసాద్ నాగేంద్ర, ఆస్పత్రి సిబ్బంది, ఆశ్రమ నిర్వాహకులు కళ్యాణి పాల్గొన్నారు.

# శిశువు ఆరోగ్యానికి తల్లిముర్రుపాలే అమృతం

**నక్కలదిన్నె వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు**



చాపాడు (సింధూర దర్శిని) 1 ఆగస్టు కడప జిల్లా; చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లక్ష్మీపేట సచివాలయం లోనీ అంగన్వాడీ కేంద్రం లో డాక్టర్ పి.ఓబులేసు ఆధ్వర్యంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవం ఆగస్టు నెల ఒకటవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు అన్ని సచివాలయాలలో వారోత్సవాలు జరుగుతాయని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి ఓబులేసు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఓబులేసు మాట్లాడుతూ తల్లిపాలు తల్లి–బిడ్డల మధ్య ప్రేమ, ఆప్యాయత, భద్రతను పెంచే అమూల్యమైన బంధమని, పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం నవజాత శిశువుకు ఉత్తమమైన జీవిత ప్రారంభమని, శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు తల్లిపాలలో సహజంగానే ఉంటాయన్నారు. తల్లిపాలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని అందించి అనేక అంటు వ్యాధుల నుండి రక్షిస్తాయని, తల్లిపాలు ఎప్పుడూ పరిశుభ్రంగా, సరైన ఉష్ణోగ్రతలో, కలుషితం కాకుండా సిద్ధంగా ఉంటాయని డాక్టర్ ఓబులేసు తెలియజేశారు. డయేరియా, న్యుమోనియా, చెవి ఇన్ఫెక్షన్లు, అలర్జీలు వంటి వ్యాధుల ప్రమాదాన్ని తల్లి పాలు తగ్గిస్తాయి. పుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు చిక్కటి పాలు శిశువుకు తొలి సహజ టీకా లాంటివన్నారు.

తల్లిపాలు తాగే పిల్లల్లో ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత, భావోద్వేగ వికాసం మెరుగ్గా ఉంటుందని డాక్టర్ పి ఓబులేసు బాలింతలకు, గర్భిణి మహిళలకు సదస్సు కు వచ్చిన మహిళలకు తెలిపారు. అనంతరం ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య మాట్లాడుతూ మొదటి 6 నెలలు నీరు కూడా ఇవ్వకుండా తల్లిపాలు మాత్రమే ఇవ్వడం అత్యంత అవసరమని, మెదడు, శరీర ఎదుగుదల, తెలివితేటలు, జ్ఞాపకశక్తి అభివృద్ధికి తల్లిపాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. తల్లిపాలు శిశువులో దీర్ఘకాలిక రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందిస్తాయన్నారు. అంగన్వాడీ సూపర్ వైజర్ విజయేశ్వరి మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ, సంపూర్ణ, ఉచిత పోషకాహారం తల్లిపాలే. అని ఆమె పేర్కొన్నారు. తల్లిపాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా ఎదిగి, ఊబకాయం మరియు కొన్ని దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం రాఘవయ్య, సూపర్ వైజర్ ఆర్.భవానీ, ఎ ఎన్ యం కీర్తి, అంగన్వాడీ కార్యకర్త భారతీ, ఆశా కార్యకర్తలు రూపకళ, పద్మావతీ, బాలింతలు, గర్భవతులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు..



## నరసింగరావుపేటలో టీడీపీ ఇంటింటికి ప్రచారం

గూడూరు (సింధూర దర్శిని) 1 ఆగస్టు నెల్లూరు జిల్లా; తెలుగుదేశం పార్టీ నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం తలపెట్టిన ఇంటింటి ప్రచారం కార్యక్రమం గూడూరు ఎమ్మెల్యే మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం గూడూరు పట్టణం నరసింగరావుపేట ఏరియాలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గూర్చి ప్రచారం చేస్తూ ప్రజలకు వివరిస్తూ గత నాలుగు రోజులుగా కొనసాగుతుంది. ఈ ప్రచార కార్యక్రమం లో 4 వ క్లస్టర్ కో కన్వీనర్ మస్తాన్ నాయుడు, 18 వ యూనిట్ ఇంచార్జ్ మరియు టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి అబ్దుల్ రహీమ్, బూత్ కన్వీనర్లు శంకర్ నాయుడు, కేశవ్ నాయుడు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లకూరులో తల్లిపాలు వారోత్సవాలు

**ఐసిడిఎస్ సిడిపిఓ షేక్. మెహబూబి**



గూడూరు(సింధూరదర్శిని) 1 ఆగస్టు నెల్లూరు జిల్లా; తల్లి పాలు వారోత్సవాలలో భాగంగా చిల్లకూరు వడ్డీ పాలెంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ సిడిపిఓ షేక్. మెహబూబి ఆధ్వర్యంలో గర్భవతులను, బాలింతలను, తల్లలను సమావేశపరిచి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ షేక్. మెహబూబి మాట్లాడుతూ గర్భవతులు ప్రసవించిన వెంటనే బిడ్డకు ముర్రిపాలు పట్టించాలి. ముర్రిపాలు బిడ్డకు మొదట టీకాగా పనిచేస్తాయి. బిడ్డకు కేవలం ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. గ్లూకోస్ వాటర్, తేనె వంటి పదార్థాలు బిడ్డకు ఇవ్వకూడదు. కనీసం బిడ్డకు తల్లిపాలు రెండు సంవత్సరాలు కచ్చితంగా ఇవ్వాలి. బిడ్డకు డబ్బా పాలు వాడకూడదు. బిడ్డకు పాలు కూర్చొని ఇవ్వాలి. పడుకొని బిడ్డకు ఎట్టి పరిస్థితిలోనూ పాలు ఇవ్వకూడదు. తల్లిబిడ్డకు పాలు ఇవ్వడం వల్ల క్యాన్సర్ రాదు. క్యారెట్ , బీట్రూట్ వంటివి పాలఉత్పత్తిని పెంచుతాయని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్. రేణుకమ్మ, అంగన్వాడి కార్యకర్తలు పెంచలమ్మ, ఇందిరావతి , ఏఎన్ఎం సలీమా, ఆశ వర్కర్లు, హెల్పర్ విజయమ్మ పాల్గొన్నారు.

## స్వామి అమ్మవార్లకు విశేష అలంకరణ ప్రత్యేక పూజలు



గూడూరు( సింధూర దర్శిని) 1 ఆగస్టు నెల్లూరు జిల్లా; గూడూరు మండలం కుందకూరు కనుమరాయకొండపై వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో పౌర్ణమి అనంతరం శనివారం సందర్భంగా స్వామి అమ్మవారికి విశేష అలంకరణ ప్రత్యేక పూజలు శ్రీ సుదర్శన నరసింహ యాగం పూర్ణాహుతి ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

## గణపయ్యకు వెండి కవచాలు విరాళం

**ఆలయ ఈవో పెంచల కిషోర్**

కాణిపాకం (సింధూర దర్శిని) 1 ఆగస్టు చిత్తూరు జిల్లా ; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారికి వెండి కవచాలు విరాళం (సర్వాంగ కవచం, తొండము, హస్తాలు, చెవులు,) సుమారు 12 కిలోలు, సుమారు విలువ 38,00,000/-రూపాయలు, దాత – ఏ.సూర్య పవన్ , వారి కుటుంబ సభ్యులు, తిరుపతి, తిరుచానూరు వాస్తవ్యులు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , ఈ కార్యక్రమంలో ఏఈఓ ధనపాల్, సూపరింటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ పండుగ... ఇంటింటికీ మంత్రి నారాయణ

**దీనదయాళ్ నగర్‌లో లబ్ధిదారులకు స్వయంగా నగదు పంపిణీ – ఆగస్టు నెల పెన్షన్లతో అవ్వాతాతల్లో ఆనందం**

**రెండేళ్ల నమ్మకం,అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు సాగిన మంత్రి**

**దీనదయాళ్ నగర్ లో రెండు నెలల్లో ఎండ్ టూ ఎండ్ రోడ్లు పూర్తి చేయాలని ఆదేశించిన మంత్రి**



నెల్లూరు( సింధూరదర్శిని) 1 ఆగస్టు నెల్లూరు జిల్లా ; నెల్లూరు నగరంలోని 4వ డివిజన్ దీనదయాళ్ నగర్‌లో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ పండుగ వాతావరణంలో జరిగింది. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ నగదును అందజేశారు. అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆరోగ్య పరిస్థితులు, కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి వారికి సక్రమంగా అందుతున్నదా అని ఆరా తీశారు.రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు సాగారు. దీనదయాళ్ నగర్ లో రెండు నెలల్లో ఎండ్ టూ ఎండ్ రోడ్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అడగకుండానే అన్నీ చేస్తున్న మంత్రికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి స్వయంగా ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ అందజేయడం,యోగక్షేమాలు తెలుసుకోవటంతో వృద్ధులు వారి కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఒకే కుటుంబానికి పెన్షన్, 'తల్లికి వందనం', ఉచిత గ్యాస్ సిలిండర్లు, నారాయణ సైకిళ్లు వంటి పథకాల ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొంటూ ప్రభుత్వానికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీ అంటే ప్రజలకు గుర్తొచ్చేది ఎన్టీఆర్ భరోసా పెన్షన్లేనని అన్నారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవంలో పాల్గొని పెన్షన్‌ల పంపిణీ కోసం నెల్లూరు రావటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్‌ను ఒకేసారి రూ.4వేలకు పెంచి అమలు చేశారని చెప్పారు. గత ప్రభుత్వం వాయిదాల పద్ధతిలో పెన్షన్ పెంచగా, కూటమి ప్రభుత్వం మాట తప్పకుండా ఒకేసారి పెంపు అమలు చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు నెలలో 62.07 లక్షల మందికి రూ.2,712.84 కోట్ల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు పెన్షన్ల కోసం రూ.71,312 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. రాష్ట్ర జనాభాలో 12.88 శాతం మందికి ఏటా రూ.33 వేల కోట్ల వ్యయంతో పెన్షన్లు అందిస్తున్న ప్రభుత్వం దేశంలో మరెక్కడా లేదని పేర్కొన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలు, పూర్తి వికలాంగులకు రూ.15 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.10 వేల పెన్షన్లు అందిస్తున్నామని వివరించారు.నెల్లూరు జిల్లాలో ఈ నెల 2,86,106 మందికి రూ.126.36 కోట్ల పెన్షన్లు మంజూరు కాగా, నగర పాలక సంస్థ పరిధిలో 45,041 మందికి రూ.19.88 కోట్ల పంపిణీ జరుగుతోందన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 20,305 మందికి రూ.8.91 కోట్ల పెన్షన్లు అందజేస్తుండగా, ఒక్క 4వ డివిజన్‌లోనే 1,228 మందికి రూ.54.19 లక్షల పెన్షన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.గత పాలకులు అన్నా క్యాంటీన్లు,ఏసీ బస్ స్టాప్ లు మూసేశారని,రాష్ట్రాన్ని 10 లక్షలకోట్ల అప్పుల్లో ముంచి వెళ్లారని ఆరోపించారు.సీఎం అపార అనుభవంతో పరిస్థితులు గాడిలో పడుతున్నారు.16 వేల మందికి మెగా డీఎస్సీతో ఉద్యోగాలు ఇచ్చారని,దానిపైనా అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, మహిళా నేతలు విజేతా రెడ్డి, పొత్తూరు శైలజ, డివిజన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ 2 ఏళ్ళ పాలన పై ఇంటింటి ప్రచారం

గూడూరు( సింధూర దర్శిని) 1 ఆగస్టు నెల్లూరు జిల్లా ; తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తలపెట్టిన ఇంటింటి ప్రచారం కార్యక్రమం గూడూరు ఎమ్మెల్యే మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు మాజీ కౌన్సిలర్, 15వ యూనిట్ ఇంచార్జ్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ సూచనల ప్రకారం శనివారం గూడూరు పట్టణం లోని మాలవ్య నగర్ ఏరియాలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గూర్చి ప్రచారం చేస్తూ ప్రజలకు వివరిస్తూ గత నాలుగు రోజులుగా కొనసాగుతుంది. ఈ ప్రచార కార్యక్రమం లో 11 వ బూత్ కన్వీనర్ నూనె వాసు యాదవ్ , టీడీపీ 27 వ వార్డు అధ్యక్షుడు అన్నంగి సుధాకర్ యాదవ్, గూడూరు పట్టణ ఎస్సి సెల్ వైస్ ప్రెసిడెంట్ వేల్పుల రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్యకు పూతలపట్టు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



కాణిపాకం (సింధూరదర్శిని)1 ఆగస్టు చిత్తూరు జిల్లా; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆయన జన్మదినం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు, స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , మరియు దేవస్థానం ఈవో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజు నాయుడు, సుధాకర్‌రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు



గూడూరు( సింధూర దర్శిని) 1 ఆగస్టు నెల్లూరు జిల్లా; చిల్లకూరు మండల పరిధిలోని కలవకొండ క్షేత్రంలో వెలసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి అమ్మవార్లకు శనివారం ఉదయం ప్రత్యేక అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం స్వామి అమ్మవార్లకు పల్లకి సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

# శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో సహస్ర ఘటాభిషేకం





శ్రీకాళహస్తి, సింధూరదర్శిని:శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో శ్రీ మృత్యుంజయ స్వామికి సహస్ర ఘటాభిషేకం శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. వరుణ దేవుని కరుణ లభించడానికి మృత్యుంజయ స్వామికి సహస్రఘటాభి షేకం జరిపారు.మృత్యుంజయ స్వామి లింగాన్ని పవిత్ర జలాలతో పూర్తిగా నింపి విశేష పూజలు వేదోయుక్తంగా నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ అన్ని ప్రధాన ఆలయాల్లో వరుణ దేవుని కరుణ కోసం వరుణ యాగం నిర్వహించాలనే ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ఆలయంలో వరుణ దేవుని కరుణ కోసం సహస్రఘటాభి షేకం చేపట్టారు. అన్ని ఆలయాల్లో వరుణ యాగం నిర్వహిస్తే శ్రీకాళహస్తి ఆలయంలో ఆది నుంచి మృత్యుంజయ స్వామి లింగానికి సహస్ర ఘటాభిషేకం నిర్వహిస్తే వరుణ దేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిసేలా అనుగ్రహిస్తారని విశ్వాసం. ఈ మేరకు శ్రీకాళహస్తి ఆలయంలో మృత్యుంజయ స్వామి లింగం వద్ద సహస్ర ఘటాభిషేకం చేపట్టారు. మృత్యుంజయ స్వామి లింగాన్ని పూర్తిగా జలంతో నింపడం కోసం లింగమూర్తి చుట్టూ గోడ నిర్మించి పై భాగం నుంచి జలం పోసే విధంగా ఏర్పాట్లు చేశారు. మృత్యుంజయ స్వామి ఆలయాన్ని ప్రత్యేక పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో మృత్యుంజయ స్వామి వద్ద కలశ స్థాపన పూజలు జరిపారు. పవిత్ర జలాలు కుండల్లో ఉంచి విశేష పూజలు జరిపారు. అనంతరం పవిత్ర జలాలు ఉన్న కుండలు ను ఆలయ ప్రాకారంలో మంగళ వాయిద్యాలు నడుమ వైభవంగా ఊరేగించారు. తదుపరి అర్చకులు పవిత్ర జలాలను కుండలు ద్వారా లింగం పై అభిషేకించారు. మృత్యుంజయ స్వామి లింగం పూర్తిగా మునిగే వరకు జలాన్ని అర్చకులు పోశారు.

అనంతరం పూర్ణాహుతి ఆగమొక్తంగా నిర్వహించి, మృత్యుంజయ లింగం పూర్తిగా పవిత్ర జలాల్లో మునిగిన తర్వాత విశేష పూజలు జరిపి, దూపదీప నైవేద్యాలు నివేదించి పూర్ణ హారతులు వేదో యుక్తంగా సమర్పించారు. ఈ విశేష పూజల్లో ఆలయ చైర్మన్ కొట్టేసాయి, ఈవో వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండల సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## క్రైం న్యూస్

# యువకుడు దారుణ హత్య



గూడూరు( సింధూర దర్శిని) 1 ఆగస్టు నెల్లూరు జిల్లా; గూడూరు రూరల్ మండలం విందూరులో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. స్థానిక జడ్పీ హైస్కూల్ మిద్దె పై షాహుల్ (21) అనే యువకుడు రక్తపు మడుగులో పడి ఉండడాన్ని విద్యార్థులు గుర్తించారు. మృతుడు సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తూ ముస్లిం కాలనీలో నివసిస్తున్నాడు. పాఠశాల భవనంపై తెల్లవారేసరికి మృతదేహం రక్తపు మడుగులో పడి ఉండడాన్ని స్థానికులు విద్యార్థులు గుర్తించడంతో ఉదంతం వెలుగులోకి వచ్చింది. మృతుడు అవివాహితుడు తండ్రి చనిపోవడం , తల్లి కువైట్లో ఉండడంతో అన్నతో కలిసి ఉంటున్నాడు. ఈ ఘటనపై రూరల్ సిఐ కిషోర్ బాబు మాట్లాడుతూ మృతుడు కి ఒంటరిగా మద్యం సేవించే అలవాటు ఉందని, మృదుస్వభావం కలవాడని అన్నారు.డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం సహాయం తో విచారిస్తున్నామని, జరిగిన ఘటన హత్య లేక మరో కోణాలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ వెల్లడించారు. స్కూల్ ప్రాంగణంలో హత్య జరగడంతో స్కూల్ మూసివేసి విద్యార్థులను ఇంటికి పంపించి వేశారు.

# రెండేళ్ళ అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



గుంతకల్లు సింధూరదర్శిని: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు పామిడి పట్టణం 16వ వార్డ్ పాండు రంగస్వామి వారి దేవాలయం నందు పేదల సేవలు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకి పామిడి కూటమి నాయకులు ఘనస్వాగతం పలికారు అనంతరం పామిడి పట్టణం నందు పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. అలాగేకూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలలో చేసిన అభివృద్ధి గురించి డోర్ టు డోర్ తిరిగి ప్రజలకు తెలియజేశారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం ప్రగతి బాట సూపర్ సిక్స్ పథకాల అమలు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ హామీలను ప్రాధాన్యత ప్రకారం పూర్తి చేస్తున్నాం పెన్షన్ల పెంపు అవ్వా, తాతలు, వికలాంగులు, వితంతువుల గౌరవాన్ని పెంచుతూ పెన్షన్ మొత్తాన్ని పెంచి ప్రతి నెల 1వ తేదీనే నేరుగా ఇంటి వద్దే అందిస్తున్నాం. రైతన్నకు కొండంత అండ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి సహాయం అందించడంతో పాడిపంటలకు మద్దతు ధర కల్పిస్తూ రైతులకు అండగా నిలిచాం. మహిళా సాధికారత మహాశక్తి కింద ఉచిత బస్సు ప్రయాణం ఆడబిడ్డ నిధి మరియు ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీతో మహిళల ఆర్థిక భారాన్ని తగ్గించాం. యువతకు ఉపాధి ఉద్యోగాలు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల నియామకానికి మెగా డీఎస్సీ తో పాటు జాబ్ క్యాలెండర్ పరిశ్రమల సాధన ద్వారా యువతకు విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు హాజరు కావడం జరిగింది.

# బిర్యానీ ఎక్కడ పుట్టింది? పర్షియాలోనా.. భారత్‌లోనా.. చరిత్ర ఏం చెబుతోంది?

బిర్యానీ పేరుకు పర్షియన్ భాషలో మూలాలు - పర్షియా, ఆఫ్ఘనిస్థాన్ నుంచి భారత్‌కు చేరినట్లు ఓ వాదన

మొఘల్ కాలంలో భారతీయ రుచులతో కొత్త రూపం - తమిళనాడే అసలు జన్మస్థలమని మరో వాదన

అవధ్, హైదరాబాద్‌లో మరో స్థాయికి ఎదిగిన బిర్యానీ - పలు సంస్కృతుల కలయికగా మారిన ప్రపంచ ప్రసిద్ధ వంటకం



బిర్యానీ పేరు వినగానే ముందుగా గుర్తుకొచ్చేది భారతదేశమే. హైదరాబాద్, లక్నో, కోల్‌కతా.. ఇలా ప్రాంతాన్ని బట్టి రుచి మారినా, బిర్యానీపై మోజు మాత్రం తగ్గదు. కానీ ఈ వంటకం అసలు పుట్టింది ఎక్కడ? ఇది పూర్తిగా భారతీయ వంటకమా? లేక విదేశాల నుంచి భారత్‌కు వచ్చిందా? దీనిపై ఎన్నో కథనాలు, వాదనలు ప్రాచుర్యంలో ఉన్నాయి. వాటిలో ఏది నిజానికి దగ్గరగా ఉందో చూద్దాం. 'బిర్యానీ' అనే పదమే ఈ వంటకం మూలాలను సూచిస్తుందని ఆహార చరిత్రకారులు చెబుతున్నారు. ఈ పేరు పర్షియన్ భాషలోని 'బిరింజ్ బిర్యాన్' అనే పదం నుంచి వచ్చిందని భావిస్తున్నారు. దీనికి 'వేయించిన బియ్యం' అనే అర్థం వస్తుంది. పర్షియాలోని సఫవీద్, తైమూరీ రాజవంశాల కాలంలో నెయ్యిలో బియ్యాన్ని వేయించి, మాంసం, డ్రై ఫ్రూట్స్, కుంకుమపువ్వుతో పొరలుగా అమర్చి, మూతపెట్టి నెమ్మదిగా వండే పద్ధతి ఉండేది. నేటి 'దమ్' విధానానికి ఇదే మూలమని పరిశోధకులు చెబుతున్నారు. మరో వాదన ప్రకారం పర్షియా నుంచి వ్యాపారులు, సైనికులు, కవుల ద్వారా ఈ వంటకం ఆఫ్ఘనిస్థాన్‌లోని హెరాత్, కాబూల్‌కు చేరింది. అక్కడ కాబూలీ పులావ్ రూపంలో మరింత అభివృద్ధి చెందింది. బియ్యం, గొర్రె మాంసం, క్యారెట్, ఎండు ద్రాక్ష, బాదం, యాలకులతో తయారయ్యే ఈ వంటకం రాజకుటుంబాలకు మాత్రమే వడ్డించేవారు. 1504లో కాబూల్‌కు బాబర్ వచ్చినప్పుడు ఈ వంటకాల సంప్రదాయాన్ని స్వీకరించాడు. తర్వాత 1526లో మొఘల్ సామ్రాజ్యాన్ని స్థాపించేందుకు భారత్‌కు వచ్చినప్పుడు ఈ రుచులు కూడా వెంట వచ్చాయి. ఇక్కడ బాస్మతి బియ్యం, భారతీయ సుగంధ ద్రవ్యాలు కలవడంతో కొత్త రూపం దాల్చినట్లు చరిత్రకారులు భావిస్తున్నారు. అయితే బిర్యానీ పూర్తిగా భారతదేశంలోనే రూపుదిద్దుకుందని చెప్పే వాదనా ఉంది. అరబ్, పర్షియన్ వ్యాపారులు తీసుకొచ్చిన పులావ్ వంటకాల నుంచి మొఘల్ కాలంలో బిర్యానీ అభివృద్ధి చెందిందని కొందరు చెబుతున్నారు. మరోవైపు, క్రీ.శ.రెండో శతాబ్దంలోనే ప్రస్తుత తమిళనాడులో యోధుల కోసం బియ్యం, మాంసం, నెయ్యి, మిరియాలతో తయారుచేసే వంటకం ఉండేదని కొన్ని చారిత్రక ఆధారాలు సూచిస్తున్నాయి. అదే బిర్యానీకి తొలి రూపమై ఉండొచ్చన్న అభిప్రాయం కూడా ఉంది.

బిర్యానీ ఎక్కడ పుట్టినా, దానికి కళాత్మక రూపం ఇచ్చింది మాత్రం భారతదేశమేనని ఎక్కువ మంది చరిత్రకారులు అంగీకరిస్తున్నారు. ముఖ్యంగా అవధ్, హైదరాబాద్ రాజదర్బార్లలో ఈ వంటకం అత్యున్నత స్థాయికి చేరింది. లక్నో బిర్యానీ సున్నితమైన రుచులతో ప్రత్యేకత సాధించగా, హైదరాబాద్ బిర్యానీ కుంకుమపువ్వు, మసాలాల ఘుమఘుమలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. అందుకే బిర్యానీ ఒక్క దేశానికే చెందిన వంటకం కాదని, అనేక సంస్కృతుల కలయికగా రూపుదిద్దుకున్న అపూర్వమైన వంటకమని చెప్పవచ్చు.



## ఐటీఆర్ దాఖలులో రికార్డు..

-గడువులోగా 5.9 కోట్ల రిటర్నులు

-చివరి రోజే 40 లక్షలకు పైగా రిటర్నులు

-గడువు సమీపంలో భారీగా పెరిగిన వైనం

-ముందుగానే ఫైల్ చేయాలని శాఖ సూచనలు

-కొత్త ఐటీఆర్ ఫారాల్లో అదనపు వివరాలు

-గత ఏడాది రూ.4.35 లక్షల కోట్ల రీఫండ్‌లు

దేశంలో ఆదాయపన్ను రిటర్నుల (ఐటీఆర్) దాఖలు ప్రక్రియ మరోసారి భారీ స్థాయిలో నమోదైంది. 2026-27 అసెస్‌మెంట్ సంవత్సరానికి జులై 31 గడువు ముగిసే సమయానికి 5.9 కోట్లకు పైగా ఐటీఆర్‌లు దాఖలైనట్లు ఆదాయపన్ను శాఖ శనివారం వెల్లడించింది. గడువులోగా రిటర్నులు సమర్పించిన పన్ను చెల్లింపుదారులకు కృతజ్ఞతలు తెలిపింది. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ఆదాయపన్ను శాఖ స్పందిస్తూ.. "పన్ను చెల్లింపుదారుల విశ్వాసం, సకాలంలో నిబంధనలు పాటించడం భారత ఆర్థికాభివృద్ధికి శక్తినిస్తోంది" అని పేర్కొంది. గడువు చివరి రోజైన జులై 31న ఒక్కరోజే 40 లక్షలకు పైగా ఐటీఆర్‌లు దాఖలయ్యాయి. ఆడిట్ అవసరం లేని వ్యక్తులు, సంస్థలకు జులై 31 చివరి తేదీ కావడంతో చివరి రోజున భారీ సంఖ్యలో రిటర్నులు సమర్పించారు. గడువు సమీపించే కొద్దీ ఐటీఆర్‌ల దాఖలు వేగం గణనీయంగా పెరిగింది. జులై 11 నాటికి 1.7 కోట్లకు పైగా రిటర్నులు దాఖలు కాగా.. జులై 22 నాటికి ఆ సంఖ్య 3 కోట్లకు చేరింది. జులై 27 నాటికి 4 కోట్ల మార్కు దాటగా, జులై 31న 5 కోట్లను అధిగమించింది. చివరకు గడువు ముగిసే సమయానికి 5.9 కోట్లకు పైగా ఐటీఆర్‌లు నమోదయ్యాయి. చివరి నిమిషం వరకు వేచి ఉండొద్దని ఆదాయపన్ను శాఖ పలుసార్లు పన్ను చెల్లింపుదారులను కోరింది. ఈ-ఫైలింగ్ పోర్టల్‌పై అధిక భారం, సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ముందుగానే రిటర్నులు దాఖలు చేయాలని సూచించింది.

2026-27 అసెస్‌మెంట్ సంవత్సరానికి సవరించిన ఐటీఆర్ ఫారాలను కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి (సీబీడీటీ) ఇప్పటికే విడుదల చేసింది. దీర్ఘకాలిక మూలధన లాభాలు, షేర్ బైబ్యాక్‌ల వల్ల కలిగిన నష్టాలు, కొన్ని ట్రేడింగ్ లావాదేవీలకు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా వెల్లడించేలా కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. గత ఆర్థిక సంవత్సరంలో 9 కోట్లకు పైగా ఐటీఆర్‌లు దాఖలు కాగా, రూ.4.35 లక్షల కోట్లకు పైగా ఆదాయపన్ను రిఫండ్‌లు జారీ చేసినట్లు సంబంధిత శాఖ వెల్లడించింది.

## కామన్వెల్త్ క్రీడలు: ప్రీతి పసిడి పంచ్..

భారత్ ఖాతాలో మరో గోల్డ్ మెడల్

కామన్వెల్త్ గేమ్స్‌లో భారత బాక్సర్ ప్రీతికి స్వర్ణం

మహిళల 54 కేజీల విభాగంలో కెనడా బాక్సర్‌పై ఘనవిజయం

ఫైనల్‌లో 5-0తో ప్రత్యర్థిపై ప్రీతి ఏకపక్ష గెలుపు

పతకాల పట్టికలో 9వ స్థానానికి చేరిన భారత్




గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్ ప్రీతి సత్తా చాటింది. మహిళల 54 కేజీల బాక్సింగ్ విభాగంలో ఫైనల్‌లో కెనడాకు చెందిన ఎస్.ఎస్. డెల్గాడోను చిత్తు చేసి స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. ఏకపక్షంగా సాగిన ఈ తుదిపోరులో ప్రీతి 5-0తో అద్భుత విజయాన్ని అందుకుంది. పోటీ ప్రారంభమైనప్పటి నుంచే ప్రీతి పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. తన పదునైన పంచ్‌లతో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. మూడు రౌండ్లలోనూ ఐదుగురు జడ్జీలు ప్రీతికే 10-9 చొప్పున పాయింట్లు కేటాయించడం ఆమె ఆధిపత్యానికి నిదర్శనం. ఈ క్రమంలో కెనడా బాక్సర్‌ను ఒకసారి నాక్‌డౌన్ కూడా చేసింది. అద్భుతమైన ఫుట్‌వర్క్, పదునైన కాంబినేషన్లతో వ్యూహాత్మకంగా ఆడి విజయాన్ని ఖాయం చేసుకుంది. ఈ స్వర్ణ పతకంతో గ్లాస్గో గేమ్స్‌లో భారత్ పతకాల సంఖ్య 24కి చేరింది. ఇందులో 6 స్వర్ణాలు, 12 రజతాలు, 6 కాంస్య పతకాలు ఉన్నాయి. దీంతో పతకాల పట్టికలో భారత్ 9వ స్థానానికి ఎగబాకింది. బాక్సింగ్‌లో భారత క్రీడాకారులు నిలకడగా రాణిస్తుండగా, ప్రీతి విజయం దేశానికి మరో గర్వకారణంగా నిలిచింది.

# ఒంటరితనాన్ని దూరం చేస్తూ.. సంతోషాన్ని పంచుతున్న పందిపిల్ల.. ఎక్కడో తెలుసా?

వాషింగ్టన్‌లో నిరాశ్రయులకు సాయం చేస్తున్న సినర్జీ అనే బుల్లి పంది

'హెచ్3' ప్రాజెక్ట్ వ్యవస్థాపకురాలు అమీ ఏంజెల్‌కు చేదోడు వాదోడుగా ఉంటోన్న వైనం

సహాయం తీసుకోవడానికి వెనుకాడే వారిలో మార్పునకు కారణమవుతోన్న పందిపిల్ల

ఈ పంది ద్వారా ఏర్పడిన పరిచయం వారికి ఇతర సేవలు అందేలా చేస్తోన్న వైనం

మానవ సంబంధాలను మెరుగుపరుస్తూ సంతోషాన్ని పంచుతోన్న బుల్లి పంది



అగ్రరాజ్యం అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలోని రద్దీగా ఉండే యూనియన్ రైల్వే స్టేషన్‌లో ఓ ఐదు పౌండ్ల బరువున్న బుల్లి పంది అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దాని పేరు సినర్జీ. కేవలం ఏడు నెలల వయసున్న ఈ జూలియానా జాతి పంది, ఇప్పుడు నిరాశ్రయులకు సాయం చేసే బృందంలో ఊహించని భాగస్వామిగా మారింది. సమాజంలో ఒంటరిగా మిగిలిపోయిన వారిలో ఆనందాన్ని నింపుతూ, మానవ సంబంధాలకు కొత్త అర్థం చెబుతోంది.

సినర్జీని 'హెచ్3 ప్రాజెక్ట్' వ్యవస్థాపకురాలు అమీ ఎం. ఏంజెల్ తనతో పాటు సేవా కార్యక్రమాలకు తీసుకువెళుతుంటారు. 2020లో ప్రారంభమైన ఈ సంస్థకు హెచ్3 అంటే గృహం, ఆరోగ్యం, ఆనందం (హోమ్, హెల్త్, హ్యాపీనెస్) అని అర్థం. సంక్షోభ సమయంలో జోక్యం చేసుకోవడం, మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పనిచేయడం వంటివి ఈ సంస్థ ప్రధాన లక్ష్యాలు. యూనియన్ స్టేషన్ కేంద్రంగా ఈ సంస్థ పనిచేస్తుంది. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే ఈ స్టేషన్‌ను కొందరు నిరాశ్రయులు ఆశ్రయం, బాత్రూమ్‌లు, వై-ఫై కోసం వినియోగించుకుంటారు. అలాంటి వారిని కలిసి సహాయం అందించడమే అమీ బృందం పని.

సాధారణంగా సహాయం అందించేందుకు వెళ్లినప్పుడు చాలామంది నిరాశ్రయులు తమను నమ్మడానికి, మాట్లాడటానికి ఇష్టపడరని అమీ గమనించారు. ఈ అడ్డంకిని అధిగమించేందుకే ఆమె ఈ ఏడాది మార్చిలో సినర్జీని దత్తత తీసుకున్నారు. మనుషుల పట్ల ఎంతో ఆప్యాయంగా ఉండే ఈ జాతి పందుల గురించి తెలుసుకున్నాకే ఈ నిర్ణయం తీసుకున్నారు.

"మేం పనిచేసే చాలా మంది జీవితంలో ఎప్పుడూ ఒక పందిని తాకి ఉండరు. పందులకు వయసు, జాతి, లింగ బేధాలు ఉండవు. అవి అందరినీ సమానంగా ప్రేమిస్తాయి" అని అమీ వివరించారు. ఏళ్ల తరబడి సహాయాన్ని నిరాకరిస్తున్న ఓ మహిళ, సినర్జీని కలిశాక తనతో మాట్లాడటం ప్రారంభించిందని ఆమె ఓ ఉదాహరణగా చెప్పారు.

సినర్జీ కేవలం పరిచయానికి తొలిమెట్టు మాత్రమే. ఆ తర్వాత హెచ్3 ప్రాజెక్ట్ అసలైన సహాయక చర్యలు చేపడుతుంది. డ్రగ్స్ ఓవర్ డోస్ అయితే ప్రాణాలు కాపాడే మందులను పంపిణీ చేయడం, గుర్తింపు పత్రాలు పొందడంలో సాయపడటం, నిరాశ్రయులకు ఇళ్లు దొరికేలా చూడటం వంటివి ఈ సంస్థ ప్రధానంగా చేస్తోంది. గతేడాది తమ బృందం పదుల సంఖ్యలో ప్రజలకు గృహవసతి కల్పించిందని, వందలాది నార్కాన్ (ఓవర్ డోస్ రివర్సల్ మెడిసిన్) డోసులను అందించామని హెచ్3 ప్రాజెక్ట్ నివేదించింది.

ఒక చిన్న థెరపీ జంతువు గృహ కొరత లేదా విధానపరమైన సవాళ్లు వంటి వ్యవస్థాగత సమస్యలను పరిష్కరించలేదని అమీ అంగీకరిస్తున్నారు. అయితే సినర్జీ అందరిలో ఉన్న మానవత్వాన్ని గుర్తుచేస్తుందని, నిరాదరణకు గురైన వారు ఒంటరి కాదనే భరోసా ఇస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. స్టేషన్‌లో సినర్జీని చూడగానే నిరాశ్రయులే కాదు, సాధారణ ప్రయాణికులు కూడా ఆగి పలకరిస్తారు. ఈ చిన్నపాటి సంతోషకరమైన క్షణాలే వారితో మాట్లాడటానికి, వారికి మరింత సహాయం అందించేందుకు మార్గం సుగమం చేస్తున్నాయి.

## స్పెయిన్‌లోకి 60,000 మంది వలసదారుల వెల్లువ.. గంటల్లోనే వెనుదిరిగిన వైనం



ఆఫ్రికా-యూరప్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మొరాకో నుంచి స్పెయిన్ భూభాగంలోని సెయూటా నగరంలోకి ప్రవేశించేందుకు దాదాపు 60,000 మంది వలసదారులు ఒక్కసారిగా తరలిరావడంతో తీవ్ర గందరగోళం ఏర్పడడం తెలిసిందే. అయితే, స్పెయిన్ భద్రతా దళాల పటిష్ఠ చర్యలు, అక్కడి ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా వీరిలో సుమారు 45,000 మంది కొద్ది గంటల్లోనే వెనుదిరిగారు. ఈ ఉద్రిక్తతల క్రమంలో జరిగిన తొక్కిసలాట, నీటిలో మునిగిపోవడం వంటి ప్రమాదాల్లో 67 మంది మృతి చెందారు. సెయూటా సరిహద్దుకు పోటెత్తిన వలసదారులను నిలువరించేందుకు స్పెయిన్ భద్రతా దళాలు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. గుంపును చెదరగొట్టేందుకు బాష్ప వాయువు గోళాలు, జల ఫిరంగులను ప్రయోగించడంతో పాటు గాలిలోకి హెచ్చరిక కాల్పులు జరిపారు. సమీపంలోని కొండల పైనుంచి భద్రతా ఏర్పాట్లను గమనించిన వలసదారులు, నగరంలోకి ప్రవేశించడం అసాధ్యమని గ్రహించారు. దీనికి తోడు, అప్పటికే సరిహద్దు దాటిన వారికి సరైన ఆహారం, వసతి లభించడం లేదన్న సమాచారంతో చాలామంది స్వచ్ఛందంగా వెనుదిరిగారు. ఈ ఆకస్మిక వలసల వెనుక కొన్ని కీలక కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. కొద్దిరోజుల క్రితం మొరాకో రాజు చిన్నపాటి నేరాలకు పాల్పడిన వేలమంది ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించారు. అలా విడుదలైన వారి అధిక సంఖ్యలో సరిహద్దు వైపు వచ్చారని పలు కథనాలు వెలువడ్డాయి. మరోవైపు, జూలై నెల ఆరంభంలో సముద్ర మార్గం ద్వారా వచ్చిన వారిని తక్షణం తిప్పి పంపకూడదని స్పెయిన్ కోర్టు ఇచ్చిన తీర్పు కూడా వలసదారులను ప్రభావితం చేసి ఉండ వచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈతాజా పరిణామాలపై అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. సెయూటాలోని పరిస్థితులు అత్యంత భయానకంగా ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. డెమొక్రాట్లు అధికారం లోకి వస్తే అమెరికాలోనూ ఇలాంటి గందరగోళ పరిస్థితులే తలెత్తుతాయని ఆయన హెచ్చరించారు.


# చికెన్ Vs గుడ్లు: తక్కువ క్యాలరీలతో ఎక్కువ ప్రోటీన్‌కు ఏది బెస్ట్?

**చికెన్‌లో గుడ్ల కంటే రెండున్నర రెట్లు ఎక్కువ ప్రోటీన్ - క్యాలరీల్లో మాత్రం స్వల్ప తేడా మాత్రమే**

**చికెన్‌లో కొవ్వు తక్కువ, ప్రోటీన్ ఎక్కువ - గుడ్లలో విటమిన్లు, కోలిన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలం**

**లక్ష్యాన్ని బట్టి ఆహారం ఎంపిక చేయాలని నిపుణుల సూచన - రెండింటినీ సమతుల ఆహారంలో చేర్చుకోవడం ఉత్తమం**





ప్రోటీన్ ఎక్కువగా తీసుకోవాలంటే ముందుగా గుర్తొచ్చేవి చికెన్, గుడ్లు. జిమ్‌కు వెళ్లేవాళ్లు, బరువు తగ్గాలనుకునేవాళ్లు, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టేవాళ్లు ఈ రెండింటినీ ఎక్కువగా తీసుకుంటుంటారు. అయితే రెండూ ప్రోటీన్‌కు మంచి వనరులే అయినప్పటికీ.. తక్కువ క్యాలరీల్లో ఎక్కువ ప్రోటీన్ ఏది ఇస్తుంది? చికెన్, గుడ్లలో ఏది మంచి ఎంపిక? నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం. చికెన్, గుడ్లు రెండూ శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తాయి. కానీ ప్రోటీన్, క్యాలరీలు, కొవ్వు పరంగా చూస్తే రెండింటి మధ్య స్పష్టమైన తేడా ఉంది. అమెరికా వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం.. 100 గ్రాముల ఉడికించిన స్కిన్‌లెస్ చికెన్ బ్రెస్ట్‌లో 31 గ్రాముల ప్రోటీన్, 165 క్యాలరీలు, 3.6 గ్రాముల కొవ్వు ఉంటుంది. అదే 100 గ్రాముల ఉడికించిన గుడ్లలో 12.6 గ్రాముల ప్రోటీన్, 155 క్యాలరీలు, 10.6 గ్రాముల కొవ్వు ఉంటుంది.

ఇక్కడ గమనించాల్సింది క్యాలరీల్లో పెద్దగా తేడా లేకపోవడం. రెండింటి మధ్య కేవలం 10 క్యాలరీలే తేడా ఉంది. కానీ ప్రోటీన్ విషయంలో మాత్రం చికెన్ స్పష్టంగా ముందంజలో ఉంది. గుడ్లతో పోలిస్తే రెండున్నర రెట్లు ఎక్కువ ప్రోటీన్‌ను అందిస్తుంది. కొవ్వు కూడా చాలా తక్కువగా ఉంటుంది. అందుకే కండరాల పెరుగుదల, బరువు నియంత్రణ, ఎక్కువ ప్రోటీన్ తీసుకోవాలనుకునేవారికి చికెన్ బ్రెస్ట్‌ను నిపుణులు సూచిస్తుంటారు. చికెన్‌లో ప్రోటీన్‌తో పాటు విటమిన్ బీ3 (నయాసిన్), విటమిన్ బీ6, ఫాస్ఫరస్, సెలీనియం వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి శారీరక శక్తికి, రోగనిరోధక శక్తి, కండరాల పనితీరుకు ఉపయోగపడతాయి. ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఆహారం ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంచుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. దీంతో బరువు తగ్గాలనుకునేవారికీ ఇది ఉపయోగపడుతుంది.

అలా అని గుడ్లను తక్కువ అంచనా వేయొద్దు. గుడ్డులోని పచ్చసొనలో విటమిన్ ఏ, డీ, ఈ, బీ12తో పాటు మెదడు పనితీరుకు అవసరమైన కోలిన్ అనే పోషకం ఉంటుంది. అలాగే కంటి ఆరోగ్యానికి ఉపయోగపడే ల్యూటిన్, జియాక్సాంథిన్ అనే యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. అందుకే పచ్చసొనను తీసేయకుండా గుడ్డు మొత్తాన్ని తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. అయితే ఏది తినాలన్నది మీ లక్ష్యంపై ఆధారపడి ఉంటుంది. తక్కువ క్యాలరీల్లో ఎక్కువ ప్రోటీన్ కావాలంటే చికెన్ బ్రెస్ట్ మంచి ఎంపిక. పోషకాల సమతుల్యత, మెదడు, కంటి ఆరోగ్యానికి ఉపయోగపడే విటమిన్లు కూడా కావాలంటే గుడ్లు తప్పనిసరిగా ఆహారంలో ఉండాలి. రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ తింటేనే పూర్తి ప్రయోజనం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# ‘ప్రతి త్రోకు ముందు భయపడ్డా’..

**రజతం తర్వాత నీరజ్ చోప్రా ఎమోషనల్ కామెంట్స్ - కామన్వెల్త్‌లో రజతం గెలిచిన నీరజ్ చోప్రా**

**ప్రతి త్రో సమయంలో భయపడ్డానని వెల్లడి - గాయం ప్రభావం ఇంకా ఉందన్న నీరజ్**

**85.83 మీటర్లతో సీజన్ అత్యుత్తమ ప్రదర్శన - శ్రీలంకకు స్వర్ణం.. భారత్‌కు రజతం, కాంస్యం**

**ఇకపై మరింత మెరుగుపడటమే లక్ష్యమన్న నీరజ్**




దాదాపు ఏడాది తర్వాత మళ్లీ ప్రధాన అంతర్జాతీయ టోర్నీలో పతకం గెలిచిన భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా తన మనసులోని మాటను బయటపెట్టాడు. కామన్వెల్త్ గేమ్స్ 2026లో రజత పతకం సాధించిన తర్వాత మాట్లాడిన అతడు.. ఎక్కడ గాయం తిరగబెడుతుందేమోనన్న భయం ప్రతి త్రోకు ముందు వెంటాడిందని వెల్లడించాడు. అయినప్పటికీ ఆ ఒత్తిడిని అధిగమించి దేశానికి పతకం అందించడం ఆనందంగా ఉందని చెప్పాడు. పురుషుల జావెలిన్ త్రో ఫైనల్లో నీరజ్.. సీజన్‌లో అత్యుత్తమంగా 85.83 మీటర్లు విసిరి రజత పతకం సాధించాడు. శ్రీలంక అథ్లెట్ రుమేశ్ తరంగా పతిరాగే 89.75 మీటర్ల భారీ త్రోతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. మరో భారత అథ్లెట్ యశ్‌వీర్ సింగ్ వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో 85.41 మీటర్లు విసిరి కాంస్య పతకం దక్కించుకున్నాడు. పోటీ అనంతరం నీరజ్ మాట్లాడుతూ.. తన పునరాగమనం సానుకూలంగా సాగుతోందని తెలిపాడు. చలి వాతావరణంలో తన ప్రదర్శన అంతగా ఉండదని, తాను భారతీయుడినని నవ్వుతూ వ్యాఖ్యానించాడు. అయినా మళ్లీ పతకాల వేదికపై నిలవడం ఎంతో సంతోషంగా ఉందన్నాడు. తాను చేసిన కష్టానికి ఇప్పుడు ఫలితం కనిపిస్తోందని చెప్పాడు.

గాయం పూర్తిగా నయం కాకపోవడం వల్ల ప్రతి త్రోకు ముందు భయపడ్డానని నీరజ్ వెల్లడించాడు. “100 శాతం ఫిట్‌గా ఉంటే ఎంతటి సవాలునైనా ఎదుర్కోగలమన్న ధైర్యం ఉంటుంది. కానీ గాయం ఉంటే భయం వెంటాడుతుంది. ఈరోజు కూడా అదే జరిగింది. చాలా వేగంగా పరుగెత్తకుండా శరీరాన్ని నియంత్రించేందుకు ప్రయత్నించాను. అయినా నా త్రో బాగానే వచ్చింది” అని వివరించాడు. ఈ పోటీలో తనకు కూడా ఒక్క మంచి త్రో మాత్రమే వచ్చిందని నీరజ్ చెప్పాడు. మిగతా ప్రయత్నాల్లో జావెలిన్ ఆశించిన విధంగా వెళ్లలేదని పేర్కొన్నాడు. విజేత రుమేశ్ తరంగా కూడా ఒక్క అద్భుతమైన త్రోతోనే స్వర్ణం సాధించాడని గుర్తు చేశాడు. ఇకపై జరిగే పోటీల్లో మరింత మెరుగైన ప్రదర్శన ఇవ్వడమే తన లక్ష్యమని స్పష్టం చేశాడు.




## హెచ్‌ఐవీ చికిత్సలో కొత్త ఆశ..

-తొలి పరీక్షలో సక్సెస్ అయిన నూతన ఔషధం
-హెచ్‌ఐవీ కొత్త మందు వీహెచ్-499తో ఆశాజనక ఫలితాలు
-తొలి మానవ పరీక్షలో వైరల్ లోడ్ గణనీయంగా తగ్గుదల
-23 మందిపై నిర్వహించిన ఫేజ్-2ఏ ట్రయల్
-తీవ్రమైన దుష్ప్రభావాలు కనిపించలేదన్న పరిశోధకులు
-లెనాకాపవిర్‌కు ప్రత్యామ్నాయంగా మారే అవకాశం
-తదుపరి ఫేజ్-3 పరీక్షల తర్వాతే తుది నిర్ణయం

హెచ్‌ఐవీ చికిత్సలో మరో కీలక ముందడుగు పడింది. వీహెచ్-499 పేరుతో అభివృద్ధి చేసిన కొత్త ఔషధం తొలి మానవ క్లినికల్ పరీక్షల్లో ఆశాజనక ఫలితాలు ఇచ్చింది. ఈ మందు హెచ్‌ఐవీ-1 వైరస్ శరీరంలో విస్తరించకుండా అడ్డుకోవడంలో సమర్థంగా పనిచేసినట్లు పరిశోధకులు వెల్లడించారు. ఈ అధ్యయన ఫలితాలు ‘క్లినికల్ ఇన్‌ఫెక్షియస్ డిసీజెస్’ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. హెచ్‌ఐవీ వైరస్‌ను కప్పి ఉంచే క్యాప్సిడ్ ప్రోటీన్‌ను లక్ష్యంగా చేసుకుని వీహెచ్-499 పనిచేస్తుంది. వైరస్ జీవించడానికి, శరీరంలో వ్యాప్తి చెందడానికి ఈ ప్రోటీన్ కీలకం. దానిపైనే ప్రభావం చూపడం ద్వారా వైరస్ పెరుగుదలను ఈ కొత్త ఔషధం అడ్డుకుంటుంది. ఫేజ్-2ఏ క్లినికల్ ట్రయల్‌లో హెచ్‌ఐవీ-1 బారినపడిన 23 మందిని పరిశీలించారు. వీరిలో 20 మందికి వివిధ మోతాదుల్లో వీహెచ్-499 ఇవ్వగా, ముగ్గురికి ప్లాసీబో ఇచ్చారు. చికిత్స ప్రారంభానికి ముందు అందరిలోనూ వైరస్ స్థాయి ఎక్కువగానే ఉంది. అయితే వీహెచ్-499 తీసుకున్న ప్రతి ఒక్కరిలోనూ 11వ రోజుకే వైరల్ లోడ్ తగ్గింది. ఎక్కువ మోతాదు తీసుకున్నవారిలో మరింత మెరుగైన ఫలితాలు కనిపించాయి. ప్లాసీబో తీసుకున్నవారిలో మాత్రం పెద్దగా మార్పు కనిపించలేదు.

ఈ ఔషధం సురక్షితంగానే ఉందని, ఎలాంటి తీవ్రమైన దుష్ప్రభావాలు కనిపించలేదని పరిశోధకులు తెలిపారు. ఇప్పటికే వినియోగంలో ఉన్న లెనాకాపవిర్ తరహా ఔషధంతో పోలిస్తే, శరీరంలోని సీవైపీ3ఏ4 అనే ఎంజైమ్‌తో వీహెచ్-499కు తక్కువ పరస్పర చర్యలు ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒకేసారి అనేక మందులు వాడే రోగులకు ఇది ప్రయోజనకరంగా మారొచ్చని భావిస్తున్నారు.అయితే ఈ మందు సాధారణ రోగులకు అందుబాటులోకి రావడానికి ఇంకా సమయం పడుతుంది. పెద్ద ఎత్తున ఫేజ్-3 క్లినికల్ పరీక్షలు నిర్వహించి భద్రత, ప్రభావాన్ని మరింత నిర్ధారించాల్సి ఉంది. ఆ పరీక్షల్లో కూడా విజయవంతమైతే, దీర్ఘకాలం పనిచేసే హెచ్‌ఐవీ చికిత్సల్లో వీహెచ్-499 కీలక ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## ఏపీ సర్కార్ కీలక నిర్ణయం.. సాక్షిపై కేసు నమోదుకు చర్యలు

**ప్రచురణకర్త, ఎడిటర్, రిపోర్టర్‌పై కోర్టులో ఫిర్యాదుకు రంగం సిద్ధం**

**తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశం**

అమరావతి, సింధూరదర్శిని:‘సాక్షి’ దినపత్రికపై న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబును లక్ష్యంగా చేసుకుని ‘బెజవాడ బాస్ బిగ్ డీల్!’ అనే శీర్షికతో ప్రచురితమైన కథనంపై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో సదరు పత్రిక ప్రచురణకర్త, రెసిడెంట్ ఎడిటర్, రిపోర్టర్‌తో పాటు ఆ కథనానికి బాధ్యులైన ఇతరులపై కోర్టులో ఫిర్యాదు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వివరాల్లోకి వెళితే.. గత జూన్ 30న ప్రచురితమైన ఈ కథనంలో, అద్విక ట్రేడింగ్ కంపెనీ డిపాజిట్ మోసం కేసు విచారణను కమిషనర్ ప్రభావితం చేశారని, నిందితులతో అక్రమంగా సెటిల్‌మెంట్ చేసుకుని లంచం తీసుకున్నారని, తన అధికారాన్ని దుర్వినియోగం చేశారని సాక్షి పత్రిక ఆరోపించింది. అయితే, ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ వ్యవహారంపై పోలీస్ కమిషనర్ సమర్పించిన లేఖను, డీజీపీ ఇచ్చిన నివేదికను ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించింది. అనంతరం, బీఎన్ఎస్-2023లోని సెక్షన్ 222(2), 222(4)తో పాటు ఆల్ ఇండియా సర్వీసెస్ (కాండక్ట్) రూల్స్, 1968లోని రూల్ 17 ప్రకారం ప్రాసిక్యూషన్ చర్యలకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రాసిక్యూషన్ డైరెక్టర్‌ను, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

# ఈ పండు ధరతో లగ్జరీ కారు కొనొచ్చు.. రెండింటి విలువ రూ.34 లక్షలు!

**యుబారి కింగ్ మెలన్ జత రూ.34 లక్షలకు విక్రయం**

**జపాన్‌లో సీజన్ తొలి వేలంలో రికార్డు ధర**

**సాధారణ ధర రూ.12 వేల నుంచి రూ.29 వేల వరకు**

**అత్యుత్తమ మెలన్‌లు రూ.60 వేలకుపైగా విక్రయం**

**కఠిన సాగు ప్రమాణాలతో గ్రీన్‌హౌసుల్లో సాగు**

**జపాన్‌లో విలాసవంతమైన బహుమతిగా ప్రత్యేక గుర్తింపు**

పండ్ల ధరలు రూ.వందలు, వేలు ఉండటం సహజం. కానీ ఒక జత పండ్ల కోసం ఏకంగా రూ.34 లక్షలు చెల్లిస్తే? వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజమే. జపాన్‌కు చెందిన ‘యుబారి కింగ్ మెలన్’ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పండ్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. తాజాగా ఈ పండ్ల జత వేలంలో రికార్డు స్థాయిలో అమ్ముడై మరోసారి వార్తల్లో నిలిచింది. 2026 మేలో జపాన్‌లోని సప్పోరో సెంట్రల్ హోల్‌సేల్ మార్కెట్‌లో నిర్వహించిన సీజన్ తొలి వేలంలో యుబారి కింగ్ మెలన్ జత 58 లక్షల యెన్‌లకు అమ్ముడైంది. భారత కరెన్సీలో దీని విలువ దాదాపు రూ.34 లక్షలు. అయితే ఇది సాధారణ విక్రయ ధర కాదని నిపుణులు చెబుతున్నారు. సీజన్ ప్రారంభ వేలాలకు ప్రతిష్ఠ ఎక్కువగా ఉండటంతో ప్రచారం, గౌరవం కోసం కొనుగోలుదారులు భారీగా బిడ్‌లు వేస్తుంటారు. అందుకే ఇలాంటి రికార్డు ధరలు నమోదవుతుంటాయి. అయితే ప్రతి యుబారి కింగ్ మెలన్‌కు ఇంత ధర ఉండదు. సాధారణంగా ఒక్క పండు 20 వేల నుంచి 50 వేల యెన్‌ల మధ్య విక్రయమవుతుంది. భారత కరెన్సీలో ఇది దాదాపు రూ.12 వేల నుంచి రూ.29 వేల వరకు ఉంటుంది. అత్యుత్తమ నాణ్యత కలిగిన గిఫ్ట్ గ్రేడ్ మెలన్‌లు మాత్రం వేలం కాకపోయినా లక్ష యెన్‌లకు పైగా, అంటే రూ.60 వేలకుపైగా విక్రయమవుతుంటాయి. ఈ మెలన్‌కు ఇంత విలువ రావడానికి దాని సాగు విధానమే ప్రధాన కారణం. ఎర్ల్స్ ఫేవరెట్, బర్పీస్ స్పైసీ కాంటాలోప్ రకాల సంకరజాతిగా దీనిని అభివృద్ధి చేశారు. జపాన్‌లోని యుబారి ప్రాంతంలో గ్రీన్‌హౌసుల్లో అత్యంత కట్టుదిట్టమైన పద్ధతుల్లో సాగు చేస్తారు. ఉష్ణోగ్రత, పరాగసంపర్కం, నీటి సరఫరా వంటి ప్రతి అంశాన్ని రైతులు జాగ్రత్తగా నియంత్రిస్తారు. దీంతో గుండ్రటి ఆకారం, అందమైన వలల మాదిరి తొక్క, నారింజ రంగు గుజ్జు, అధిక తీపితో ఈ పండ్లు ప్రత్యేక గుర్తింపు పొందాయి.



జపాన్‌లో ప్రీమియం పండ్లను ప్రత్యేక సందర్భాల్లో బహుమతిగా ఇవ్వడం ఓ సంప్రదాయం. యుబారి కింగ్ మెలన్‌కు కూడా అలాంటి గౌరవమే ఉంది. పరిమిత ఉత్పత్తి, కఠినమైన నాణ్యత ప్రమాణాలు, ప్రత్యేక సాగు పద్ధతులు, సాంస్కృతిక ప్రాధాన్యం కలిసి ఈ పండును ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పండ్ల జాబితాలో నిలబెట్టాయి.

# సినిమా న్యూస్



రంగురంగుల బీచ్ డ్రెస్‌లో ఆంచల్ ముంజల్ గోవా క్షణం పుష్ప నటి ఆంచల్ ముంజల్ తన గోవా సిరీస్ నుండి తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌తో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది.

## 'కొరియన్ కనకరాజు' ట్రైలర్‌పై రామ్ చరణ్ ప్రశంసలు.. అంచనాలు పెంచేలా వరుణ్ తేజ్ లుక్!



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న కొత్త చిత్రం 'కొరియన్ కనకరాజు' ట్రైలర్‌ను గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఆవిష్కరించారు. సోషల్ మీడియా వేదికగా ఈ ట్రైలర్‌ను పంచుకున్న ఆయన, చిత్రబృందంపై ప్రశంసలు కురిపించారు. సినిమాపై అంచనాలను మరింత పెంచుతూ, తనదైన శైలిలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ స్పందిస్తూ, "'కొరియన్ కనకరాజు' ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పూయించింది. వరుణ్ తేజ్ ఈ పాత్రలో అద్భుతంగా ఒదిగిపోయారు. దర్శకుడు మేర్లపాక గాంధీ ఈ చిత్రాన్ని ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో నింపేశారనిపిస్తోంది. నటుడు సత్య తన ఫామ్‌ను కొనసాగించాడు. హీరోయిన్ రితికా నాయక్ చాలా అందంగా ఉంది" అని పేర్కొన్నారు. ఆగస్టు 7న విడుదల కానున్న ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్నానని, చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక ట్రైలర్ విషయానికొస్తే, ఇది ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఒకవైపు అనంతపురం యువకుడిగా మాస్ లుక్‌లో, మరోవైపు స్టైలిష్ కొరియన్ మాఫియా డాన్‌గా రెండు విభిన్నమైన షేడ్స్‌లో వరుణ్ తేజ్ కనిపించి మెప్పించారు. ఇండో-కొరియన్ నేపథ్యంతో వస్తున్న ఈ హారర్-కామెడీ ఎంటర్‌టైనర్‌లో దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్క్ కామెడీతో పాటు హారర్, యాక్షన్ అంశాలను చక్కగా మిక్స్ చేసినట్లు స్పష్టమవుతోంది.

ముఖ్యంగా, నటుడు సత్య పండించిన కామెడీ పంచ్‌లు, థమన్ అందించిన ఎనర్జిటిక్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రితికా నాయక్ గ్లామరస్‌గా కనిపించారు.

యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంపై రామ్ చరణ్ ప్రశంసలతో పాజిటివ్ బజ్ మరింత పెరిగింది. హారర్, కామెడీ, యాక్షన్, ఎమోషన్ కలగలిసిన ఒక పూర్తిస్థాయి కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఆగస్టు 7, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## 'రామాయణం'లో సీత పాత్రకు సాయిపల్లవి ఎంపిక సరైనదే..



దాదాపు 4000 కోట్ల బడ్జెట్ తో రూపొందుతున్న రెండు భాగాల 'రామాయణం'లో సీత పాత్ర కోసం జరిగిన ఆడిషన్స్‌లో తాను సెలెక్ట్ కాలేదని నటి శ్రీనిధి శెట్టి స్వయంగా అంగీకరించారు. ఇది ఈ యువనటి పరిణతికి, నిజాయితీకి అద్దం పడుతోంది. --రామాయణం ఆఫర్ వచ్చినా కాదనుకున్నానని ప్రచారం సాగుతోంది.. కానీ అంత మంచి ఆఫర్ ఎవరైనా వదులుకుంటారా? జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు.. నేను ఎంపిక కాలేదు-- అని శ్రీనిధి కుండబద్దలు కొట్టారు. కేజీఎఫ్ వంటి భారీ హిట్ సాధించిన నటి అయ్యుండీ.. ఇలాంటి విషయాన్ని నిజాయితీగా అంగీకరించడం సినీ వర్గాల్లో ప్రశంసలు అందుకుంటోంది. ఆసక్తిని పెంచుతున్న డైరెక్టర్ ఆన్సర్ శ్రీనిధి శెట్టి లాంటి అందాల పోటీల రాణిని కూడా ఆడిషన్స్‌లో పక్కనబెట్టిన తర్వాతే నిర్మాత నమిత్ మల్హోత్రా, దర్శకుడు నితీష్ తివారీ - యశ్ బృందం సాయిపల్లవిని సీత పాత్ర కోసం ఫైనల్ చేశారు. పురాణేతిహాసాల్లోని ఒక పవిత్రమైన పాత్రకు ఎంపిక చేయడం వెనుక చిత్రబృందం ఎంతటి కఠినమైన వడపోత (స్క్రుటినీ) నిర్వహించిందో ఈ సంఘటన నిరూపిస్తోంది. ఒక నటికి కేవలం బాహ్య సౌందర్యం ఉంటే సరిపోదని.. అభినయం, వాచకం, ముఖకవళికలు వంటి అంశాల్లో ప్రావీణ్యం ఉన్నప్పుడే ఇలాంటి పాత్రలకు ఎంపిక చేస్తారని దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. అయితే సాయిపల్లవి ఎంపికపై సోషల్ మీడియాలో నెటిజన్ల మధ్య భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు నెటిజన్లు సాయిపల్లవి సీత పాత్రకు సెట్ కాదని వాదిస్తున్నారు. రామాయణ కావ్యంలో సీతాదేవి రూపాన్ని కవులు ఎంతో విలక్షణంగా, దివ్యంగా వర్ణించారని.. ఆ లక్షణాలు సాయిపల్లవిలో లేవంటూ కొందరు కామెంట్లు చేస్తున్నారు. ఒక నటిగా ఆమె ప్రతిభపై గౌరవం ఉన్నా.. పౌరాణిక పాత్రల ఆహార్యం విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. మరో వైపు చిత్రబృందం ఆలోచన మాత్రం వేరేలా ఉంది. వందలాది మందిని ఆడిషన్స్ చేసి.. అనేక కోణాల్లో పరిశీలించిన తర్వాతే తమకు కావలసిన భావోద్వేగాలు, సహజమైన నటనను పండించగల సామర్థ్యం సాయిపల్లవిలోనే ఉందని భావించి ఎంపిక చేసుకున్నారు. కేవలం మేకప్, ఆభరణాల కంటే సీతాదేవి పాత్రకు అవసరమైన నిష్కల్మషమైన అభినయం, పవిత్రమైన భావాలను తెరపై పండించడంలో సాయిపల్లవి సరైన ఎంపిక అని మేకర్స్ నమ్ముతున్నారు. ఏది ఏమైనా -రామాయణం-లో ఛాన్స్ మిస్ అయినా శ్రీనిధి శెట్టి తన కెరీర్‌లో వరుస ఆఫర్లతో బిజీగా ముందుకుసాగుతున్నారు. -కేజీఎఫ్- సిరీస్‌తో పాన్-ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ ప్రస్తుతం విక్టరీ వెంకటేష్ హీరోగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న-ఆదర్శ కుటుంబం- చిత్రంలో ఒక కథానాయికగా నటిస్తున్నారు.

## కిరణ్ అబ్బావరం.. 50 కోట్ల మార్క్



ఏదైనా ఒక సినిమా వీకెండ్ లో మంచి కలెక్షన్లు సాధించడం సహజమే కానీ వర్కింగ్ డే అయిన సోమవారం రోజున కూడా థియేటర్లలో జనాలు ఉంటేనే అసలైన సక్సెస్ అని చెప్పవచ్చు. రీసెంట్ గా థియేటర్లలోకి వచ్చిన 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రం సోమవారం టెస్ట్ ను పాజిటివ్ గానే దాటేసింది. బిగ్ స్క్రీన్స్ దగ్గర ఆడియన్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ తో ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర రూట్ క్లియర్ చేసుకుంది. దాంతో గ్రాండ్‌గా వరల్డ్ వైడ్‌గా 50కోట్ల గ్రాస్‌క్లబ్‌లో అడుగుపెట్టింది. ఆసక్తిని పెంచుతున్న డైరెక్టర్ ఆన్సర్ ప్రస్తుతం బాక్సాఫీస్ రేసు ఏమీ ఖాళీగా లేదు. ఒకవైపు 'జననాయగన్' లాంటి పెద్ద సినిమాలు, ఇంకోవైపు 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' లాంటి హాలీవుడ్ హంగామా నడుస్తోంది. ఇంతటి భారీ కాంపిటీషన్ ఉన్నప్పటికీ ఈ లవ్ స్టోరీ తన సపరేట్ మార్కెట్ ని క్రియేట్ చేసుకుంది. ముఖ్యంగా మల్టీప్లెక్స్‌లు, మేజర్ సెంటర్లలో ఇప్పటికీ బెటర్ ఆక్యుపెన్సీతో రన్ అవుతుండటం విశేషం. గతంలో వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించిన 'బేబీ' సినిమా జర్నీకి, ఈ చిత్రం వెళ్తున్న రూట్ కి ట్రేడ్ వర్గాలు పోలికలు తీస్తున్నాయి. మొదటి రెండు రోజులు కేవలం టాక్ తో స్టార్ట్ అయినప్పటికీ, ఆ తర్వాత ఫ్యామిలీస్, యూత్ రికమండేషన్స్ తో థియేటర్ల దగ్గర రష్ పెరిగింది. ఆర్గానిక్ వర్డ్ ఆఫ్ మౌత్ వల్ల ఈ సినిమాకు లాంగ్ రన్ దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ సినిమాలో హీరోగా నటించిన కిరణ్ అబ్బావరం కెరీర్ లోనే ఇది ఒక కీలకమైన ప్రాజెక్ట్ గా నిలిచింది. రొటీన్ మాస్ ఎలిమెంట్స్ జోలికి వెళ్లకుండా ఎమోషనల్ యాక్టింగ్ కి ఎక్కువ స్కోప్ ఉన్న పాత్రను ఎంచుకోవడం ఆయనకు వర్కౌట్ అయింది. ఇక హీరోయిన్ శ్రీ గౌరి ప్రియా కూడా తన నాచురల్ స్క్రీన్ ప్రెజెన్స్ తో సీన్స్ ని బాగా ఎలివేట్ చేసింది. ఇద్దరి మధ్య ఉండే కెమిస్ట్రీ సీన్స్ డ్రామాకు మంచి ప్లస్ అయ్యాయి. కథను అనవసరమైన డ్రామా లేకుండా చాలా పద్ధతిగా ప్రెజెంట్ చేసిన డైరెక్టర్ రవి నంబూరి మేకింగ్ పై పాజిటివ్ కామెంట్స్ వస్తున్నాయి. అలాగే సాయి రాజేష్ అందించిన రైటింగ్, క్యారెక్టర్ డిజైనింగ్ నేటి తరానికి కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి. కంటెంట్ లో జనాలకు కనెక్ట్ అయ్యే ఎమోషన్ ఉంటే ఖచ్చితంగా ఆదరిస్తారని ఈ ప్రాజెక్ట్ మరోసారి ప్రూవ్ చేసింది. మాస్ మూవీ మేకర్స్, అమృతా ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఎస్ కే ఎన్, సాయి రాజేష్ కాంబినేషన్ లో వచ్చిన ఈ సినిమాతో కిరణ్ అబ్బావరం కెరీర్ లోనే హైయెస్ట్ గ్రోసింగ్ ఫిగర్స్ నమోదయ్యాయి.

## జూనియర్ ఎన్టీఆర్ 'డ్రాగన్' సినిమా శ్రీలంక షెడ్యూల్ రద్దు!



యాక్షన్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ - మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'డ్రాగన్' చిత్రం షూటింగ్ కు బ్రేక్ పడింది. ఇటీవల హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా ఎన్టీఆర్ భుజానికి తీవ్ర గాయమవడంతో సినీ వర్గాల్లో, అభిమానుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. అయితే, వైద్యుల సూచన మేరకు తారక్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారని, కంగారు పడాల్సిన పనిలేదని ఆయన టీమ్ భరోసా ఇచ్చింది. వైద్యులు ఎన్టీఆర్‌ను సుమారు 6 నుంచి 8 వారాల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోమని స్పష్టం చేయడంతో, 'డ్రాగన్' చిత్రీకరణను మేకర్స్ తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఈ గాయం కారణంగా చిత్ర యూనిట్ ప్లాన్ చేసిన భారీ శ్రీలంక షెడ్యూల్‌ను పూర్తిగా రద్దు చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఎన్టీఆర్ కోలుకుని మళ్లీ పూర్తి ఫిట్‌నెస్ సాధించిన తర్వాతే.. అంటే సెప్టెంబర్ చివరి వారంలో లేదా అక్టోబర్ ప్రారంభంలో ఈ కొత్త షెడ్యూల్‌ను తిరిగి పట్టాలెక్కించే అవకాశాలున్నాయి.

ప్లానింగ్ ప్రకారం ఈ చిత్రాన్ని 2027 జూన్ 11 ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్మాతలు పనిచేస్తున్నారు. షూటింగ్‌కు తాత్కాలిక బ్రేక్ పడినా పోస్ట్ ప్రొడక్షన్, డెడ్‌లైన్లలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు.

ప్రమాద ఘటన తర్వాత సామాజిక మాధ్యమాల్లో #GetWellSoonNTR హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. తమ అభిమాన నటుడు త్వరగా కోలుకుని, మరింత శక్తివంతంగా కెమెరా ముందుకు రావాలని అభిమానులు, సినీ ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.

Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662